శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## నూతన జిల్లా కలెక్టర్‌గా ఓ ఆనంద్ ఐఏఎస్



**నెల్లూరు అర్బన్,జులై2,ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా కలెక్టర్ హరినారాయణన్ బదిలీ అయ్యారు.నూతన జిల్లా కలెక్టర్‌గా ఓ ఆనంద్ ఐఏఎస్ నియామకం.ఆనంద్‌ఐఏఎస్ కేరళకు చెందిన ఐఏఎస్ టాపర్ 2016 బ్యాచ్ విశాఖపట్నం జాయింట్ కమిషనర్‌గా పనిచేస్తున్న ఓ ఆనంద్ నెల్లూరు జిల్లా నూతన కలెక్టర్‌గా నియామకమయ్యారు.మరో 2రోజుల్లో బాధ్యతలు తీసుకుంటారు.

## నాణ్యతా ప్రమాణాలతో కూడిన మంచినీటిని ప్రజలకు అందించాలి : ఎమ్మెల్యే



**కావలి, జులై 2 ప్రభాతవార్త** నాణ్యతా ప్రమాణాలతో కూడిన మంచినీటిని ప్రజలకు అందజేయాలని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. కావలి పట్టణంలోని 29వ వార్డు జనతాపేటలోని షేక్ ఖాదర్ బాషాకు చెందిన నూతన వాటర్ ప్లాంట్‌ను మంగళవారం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.అన్ని కోణాలలో శుద్ధి చేసిన మంచినీటిని ప్రజలకు అందించాలన్నారు. వ్యాపార రంగంలో ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో కావలి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి అలేఖ్య, సోమశిల ప్రాజెక్టు మాజీ చైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు, 26వ వార్డు ఇన్‌చార్జ్ గంగినేని వెంకటేశ్వర్లనాయుడు, టిడిపి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్ బాబు, వంగవీటి మోహన్‌రంగా సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, 31వ వార్డు టిడిపి నాయకులు దామా మాల్యాద్రి, 29వ వార్డు టిడిపి నేత సురే మదన్‌మోహన్‌రెడ్డి, 22వ వార్డు టిడిపి నేతలు రసూల్, అన్నవరం ఎంపిటిసి మహదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విజృంభిస్తున్న డయేరియా..అధికారులు చొరవ చూపాలి



**కోవూరు, జులై 2 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని పలు ప్రాంతాల్లో డయేరియా సోకిన రోగులు ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వాతావరణంలో పలు మార్పులు చోటు చేసుకోవడంతో పాటు పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో ఆశించిన మేర అవగాహన లేకపోవడంతో అంటురోగాలు ప్రబలే అవకాశం ఏర్పడింది. ఫలితంగా వాంతులు, విరేచనాలతో చెర్లోపాలెం, కోవూరు పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాలకు సంబంధించిన ప్రజలు ప్రభుత్వ , ప్రైవేట్ ఆస్పత్రుల్లో ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. ఈ వానయధి ప్రబలేందుకు వివిధ కారణాలు ఉన్నాయని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పేర్కొన్నారు. కేవలం మంచినీటి వలనే ఈ రోగాలు ప్రబలవని, పరిసరాల పరిశుభ్రత, ఆహారం పట్ల ఆశించిన మేర మంచి నిర్ణయాలు తీసుకోకపోవడం, జంక్ ఫుడ్స్‌తో పాటు బయట తినే ఆహారం వలన కూడా ఈ వ్యాధి సోకే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేకంగా చొరవ తసీఉకుని ఈ వ్యాధి మరింత ప్రబలకుండా తగు చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఈ వ్యాధిపై ఆస్పత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటాచలపతి గౌడ్‌ను వివరణ కోరగా.. ప్రజలు బయట అమ్మే ఆహార పదార్థాల జోలికి వెళ్లకుండా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతపై మరింత అవగాహన పెంచుకుంటే అంటురోగాలు ధరిచేరే అవకాశం ఉండదన్నారు. ముఖ్యంగా ఈ సీజన్‌లో మంచినీటిని కాచి చల్లార్చి తాగాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఇటువంటి వ్యాధుల నివారణకు తమ ఆస్పత్రిలో పనిచేస్తున్న వైద్యులు సమన్వయంతో నిర్విరామంగా కృషి చేస్తూనే ఉన్నారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## పార్కు ప్రహరీని వెంటనే నిర్మించండి



**నెల్లూరు జులై 2, ప్రభాతవార్త-వైద్యం** చిల్డ్రన్స్ పార్కు సంబంధించి వర్షాలకి కూలిపోయిన ప్రహరీ గోడని తక్షణమే నిర్మించాలని తెలుగుదేశం పార్టీ పురపాలక శాఖామంత్రి పొంగూరు నారాయణ, కార్పొరేషన్ కమిషనర్‌ని ఆదేశించాడు. నగర పరిధిలోని మంగళవారం చిల్డ్రన్స్ పార్కులో వాకింగ్ చేసుకుంటున్న వారిని ఒక పిచ్చి కరవడంతో సుమారు 12మంది గాయపడ్డారు. దీనిపై మీడియాలో కథనాలు రావడంతో స్పందించిన నారాయణ ఆ విషయంపై కమిషనర్‌క్ష వికాస్ మర్మత్‌ని ఆ ఘటనపై కుక్క ఎలా లోపలికి వచ్చిందనే దానిపై, చరవాణి ద్వారా సమాచారాన్ని కనుగొన్నారు. పార్కుకి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వెంటనే అక్కడ ఆహ్లాద వాతావరణాన్ని కలిపించాలన్నాడు. అలాగే కార్పొరేషన్ పరిధిలో కుక్కల బెడద లేకుండా కోర్టు నిబంధనల ప్రకారం యాంటి బర్త్ కంట్రోల్ ఆపరేషన్‌లు నిర్వహించేలా స్పెషల్ డ్రైవ్‌లు చేపట్టాలని కమిషనర్‌ని నారాయణ ఆదేశించాడు.

## అధికారంలో ఉన్నా లేకపోయినా సర్వేపల్లి ప్రజలకు అండగా ఉంటా



**ముత్తుకూరు,జులై2,ప్రభాతవార్త** అధికారంలో ఉన్నా లేకపోయినా సర్వేపల్లి ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటానని మాజీమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు.మంగళవారం ముత్తుకూరు పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని చంద్రబాబునాయుడు పెన్షన్ పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభించారన్నారు.పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించే పద్దతి సరికాదన్నారు.గత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన అనేక సంస్కరనల్లో భాగంగా ప్రతి నెల 1వ తేదీన లబ్ధిదారుల ఇంటికే పెన్షన్ తీసుకుని వచ్చిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదన్నారు.రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థను రూపకల్పన చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు.జగన్మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయ ఉద్యోగుల ద్వారానే నేడు చంద్రబాబు కొంతమేరకు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు చేరుస్తున్నారన్నారు.అన్నిరకాలుగా అండగా ఉంటానంటూ త్రాగునీరు,సాగునీరు,భూములు కోల్పోయిన నిర్వాశితులకు ఏపీ జన్కోలో వీలైన ఉద్యోగాలు కల్పించామన్నారు.ముత్తుకూరు మండలంలో నాన్ ఫిషర్‌మ్యాన్ ప్యాకేజీని కూడా అందించామన్నారు.అలాగే ఫిషింగ్ జట్టీ నిర్మాణం కూడా ఏర్పాటు చేశామన్నారు.కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టర్మినల్ విషయంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి మాపై బురద చల్లడం సరికాదన్నారు.పోర్టు కంటైనర్ టర్మినల్‌పై విచారణ జరిపించి నిజానిజాలు ప్రజలకు తెలిపి రాజీలేని పోరాటం చేసి ప్రజలకు అండగా ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో మండలకన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి,నెల్లూరు శివప్రసాదు,మండలపార్టీ ఉపాధ్యక్షులు పోలిరెడ్డి చిన్నపురెడ్డి,మండల యూత్ అధ్యక్షులు దువ్వూరు తేజారెడ్డి,సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి, ఈపూరు కోటారెడ్డి, కట్టా సుబ్రహ్మణ్యం,జడ్పీటిసి బందెల వెంకటరమణయ్య,కోఆప్షన్ సభ్యులు జమీల్,గండవరం సూరి,ఎంపీపీ గండవరం సుగుణ, సర్పంచ్‌లు ఆలపాక సీనయ్య,మస్తానమ్మ,ప్రతాప్,మునుకూరు జనార్ధన్‌రెడ్డి.ఈదూరు శ్రీనివాసులురెడ్డి,మురారి వెంకటేశ్వర్లు,తిన్నెలపూడి బ్రహ్మానందం,రావుల విజయకుమార్‌రెడ్డి,పల్లంరెడ్డి జనార్ధన్‌రెడ్డి సీనియర్ నాయకులు వేణుగోపాల్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన కావలి ఎమ్మెల్యే కావ్య



**కావలి,జులై 2 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి(కావ్య కృష్ణారెడ్డి) మంగళవారం నెల్లూరులోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ హరినారాయణన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం కావలి నియోజకవర్గంలోని పలు సమస్యల్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కావలి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని జిల్లా కలెక్టర్‌ని ఎమ్మెల్యే కావ్య కోరారు.

### కుష్టువ్యాధి గ్రస్తులను గుర్తించే

## కార్యక్రమంపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం



**నెల్లూరు అర్బన్,జులై2,ప్రభాతవార్త** జిల్లాలో కుష్టువ్యాధిపై ఉన్న అపోహల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్‌లోని శంకరన్ హాల్లో కుష్టువ్యాధి గ్రస్తులను గుర్తించే కార్యక్రమంపై జిల్లాస్థాయి సమన్వయకమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దాగిఉన్న కుష్టి వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.జిల్లాలో జులై 18నుండి ఆగస్టు రెండు వంకు 15రోజులపాటు వైద్య ఆరోగ్యశాఖ అధికా రులు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేపట్టాలన్నా రు. సర్వేలు కుష్టివ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వైద్య సౌకర్యాలు అందించాలన్నా రు.కుష్టువ్యాధి లక్షణాలను ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్యసేవలు అందిస్తే ఆరు మాసాల్లో పూర్తిగా నయం అవుతుందన్నారు.సాంఘీక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయించాలని ఆయన అన్నారు .జిల్లాలోని అన్ని గ్రామాల్లో కుష్టువ్యాధి లక్షణాలు ఉన్నవారిని గుర్తించే కార్యక్రమంపై విస్తృతంగా ప్రచారం చేయా లని అధికారులను ఆయన ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుష్టువ్యాధి నిర్మూలన కార్యక్ర మాన్ని తెలియజేసే పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య ,అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఖాధర్‌వలీ,జిల్లా పరిషత్‌సీఈఓ కన్న మనాయుడు,జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత,జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి సురేంద్రబాబు పాల్గొన్నారు.

# ప్రమాదంలో స్కూల్ బస్సు! ప్రాణాపాయం తప్పించుకున్న చిన్నారి విద్యార్థులు !!

### 29 మంది విద్యార్థులకు గాయాలు....బస్సు క్లీనర్ మృతి

### విద్యార్థుల ఆర్తనాదాలతో తల్లడిల్లిన జాతీయ రహదారి










**కావలి, జులై 2 ప్రభాతవార్త :** కావలిలో భయానక ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. స్కూలు బస్సు ప్రమాదంలో చిన్నారి విద్యార్థులకు ప్రాణాపాయం తప్పింది. స్కూలు బస్సులో ప్రయాణిస్తున్న 29 మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. బస్సులో నుంచి విద్యార్థులు క్రిందపడిపోవడం రక్తగాయాలు కావడంతో భీతిల్లిన చిన్నారి విద్యార్థుల ఆర్తనాదాలు మిన్నుముంటాయి.జాతీయ రహదారి తల్లడిల్లింది. బస్సు క్లీనర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన మంగళవారం ఉదయం జరిగింది. వివరాలు ఇలావున్నాయి. కావలి పట్టణం నుంచి విద్యార్థుల్ని ఎక్కించుకొని కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి చెందిన ఆర్‌ఎస్‌ఆర్ ఇంటర్నేషనల్ స్కూలు బస్సు ముసునూరు టోల్‌గేటు సమీపంలో వున్న పాఠశాలకు బయలుదేరింది. మార్గమధ్యంలో టోల్‌గేటు దాటిన తర్వాత పాఠశాలలోకి వెళ్తున్న బస్సును లారీ ఢీకొనింది.పాఠశాలకు వెళ్తున్న మలుపు వద్ద లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. ప్లెక్లాసు నుంచి 10వ తరగతి వరకు వున్న విద్యార్థులు ఒక్కసారిగా కేకలు పెట్టారు. బస్సులో ప్రయాణి స్తున్న 29 మంది విద్యార్థులు గాయాలపాలయ్యారు. రక్తం చూసిన చిన్నారులు కేకలు పెడుతూ తల్లడిల్లిపోయారు. బస్సు నుంచి క్రింద పడ్డారు. ఈ సంఘటనలో విద్యార్థులకు ప్రాణాపాయం తప్పడంతో ఊపిరిపీల్చుకున్నారు. పాఠశాల బస్సు ప్రమాదానికి గురైన వార్త తెలుసుకున్న తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. హుటాహుటిన సంఘటన ప్రదేశానికి పరుగులు తీశారు. ఈలోగా పోలీసులు రంగ ప్రవేశం చేశారు. 108 వాహనంలో కావలిలోని ఆనంద్ హాస్పిటల్, ప్రవీణ్ హాస్పిటళ్ళకు క్షతగాత్రులైన విద్యార్థులను తరలించారు. విద్యార్థులు కావలి పుల్లారెడ్డినగర్‌కు చెందిన వారే. ఈ విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి,జాయింట్ కలెక్టర్, కావలి ఆర్డీవో శీనా నాయక్, పోలీస్ అధికారులు హుటాహుటిన పరు గులు తీశారు. సంఘటన ప్రదేశాన్ని, వైద్యశాలలోని విద్యార్థులను కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పరా మర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని అందరిని ఆదేశించారు. ప్రమాదానికి గల కారణాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. బిట్రగుంటకు చెందిన బస్సు క్లీనర్ దేవరాల చినకొండయ్య(60) అక్కడికక్కడే మృతి చెందాడు.

## బాధితులను ఆదుకుంటాం



**నెల్లూరు జులై 2, ప్రభాతవార్త-వైద్యం** కావలి సమీపంలో ముసునూరు టోల్‌ప్లాజా వద్ద ఆర్‌ఎస్‌ఆర్ ఇంటర్నేషనల్ పాఠశాల బస్సు ప్రమాద సంఘటన నన్ను తీవ్రంగా కలచి వేసిందని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఘటనలో ఏడుగురు చిన్నారులకు గాయాలు కావడం ఆందోళనకు గురి చేసిందని పేర్కొన్నాడు. మృతి చెందిన క్లీనర్ కుటుంబాన్ని ప్రభుత్వం తప్పకుండా అన్ని విధాలా ఆదుకుంటుందని స్పష్టం చేశాడు. గాయాల పాలైన చిన్నారులకు ప్రభుత్వం మెరుగైన వైద్యసేవలు అందిస్తుందన్నారు. బాధితులకు తాము అండగా ఉంటామని ఆయన ఆ ప్రకటనలో తెలియచేశాడు.

## కలెక్టర్‌తో భేటీ అయిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



**నెల్లూరు అర్బన్,జులై2,ప్రభాతవార్త** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి జిల్లా కలెక్టర్ హరినారాయణన్ మర్యాదపూర్వకంగా కలిశారు.మంగలవారం సాయంత్రం కలెక్టర్ బంగ్లాకు చేరుకున్న ప్రశాంతిరెడ్డి కలెక్టర్‌తో భేటీ అయ్యి వివిధ అంశాలపై మాట్లాడారు. కోవూరు నియోజకవర్గానికి సంబంధించి పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు.అదేవిధంగా నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ఆమె మాట్లాడా రు.నిధులు,పెండింగ్ పనులను ఆమె మాట్లాడారు. నిధులు,పెండింగ్ పనులను ప్రశాంతిరెడ్డి కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు.కలెక్టర్ హరినారాయణన్ కోవూరు నియోజకవర్గంలో ఉన్న సమస్యలను పరిష్కరి స్తామ న్నారు.నియోజకవర్గంలో అభివృద్ధికి సంబంధించి కార్యక్రమాలపై తప్పకుండా దృష్టి సారిస్తామని కలెక్టర్ తెలిపారు.

## ఉప్పలకు ఘన సన్మానం



**అనంతసాగరం,జులై2,ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల లో శ్రీసోమేశ్వరస్వామి ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు ఉప్పల సోమసుందరమూర్తి, ఉప్పల విజయ్‌కుమార్‌లను గ్రామస్తులు, నాయకులు ఘనంగా సన్మానించారు. మంగళవారం మాజీ సర్పంచ్, టిడిపి నాయకులు ఉప్పల విజయ్‌కుమార్‌కు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు , గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉప్పల విజయ్‌కుమార్‌ను, సోమసుందరమూర్తిలను శాలువాలు, పూలమాలలతో సన్మానించి వారి అభిమానాన్నిపంచుకున్నారు. గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నిస్సహాయ మహిళల కోసమే దిశా ప్రొటెక్షన్



**నెల్లూరు క్రైం, జులై 2, ప్రభాతవార్త** సమాజంలో వివిధ రకాల హింసకు గురవుతున్న నిస్సహాయ మహిళల కోసమే దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని ఫౌండేషన్ ఫౌండర్, చైర్మన్ అయిన బి వెంకటేశ్వర రాజు పేర్కొన్నారు. ఫౌండేషన్ జిల్లా కమిటీ సమావేశం సోమవారం నెల్లూరు టౌన్ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ కుటుంబంలో పనిచేసే చోట, చదువుకునే చోట పలు సందర్భాల్లో వివిధ రకాల హింసకు గురవుతున్నారని అటువంటి వారికి తోడ్పాటు అందించే లక్ష్యంతో నాలుగేళ్ళ కిందట ఈ ఫౌండేషన్ ప్రారంభించినట్లు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల పరిధిలో ప్రతి జిల్లాలోనూ ఉన్న తమ సంస్థ ప్రతినిధులు మహిళల సమగ్రపై తక్షణమే స్పందిస్తున్నారని గుర్తు చేశారు. భవిష్యత్తులో తమ సంస్థ కార్యకలాపాల పరిధిని మరింత విస్తృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మల్లెం విమల, జిల్లా అధ్యక్షురాలు ఎస్ నిర్మల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు అభివృద్ధి పథంలో ముందుంచేందుకు అధికారులు కృషి చేయాలి



**ఆత్మకూరు,జులై2,ప్రభాతవార్త :** ఆత్మకూరు అభివృద్ధి పథంలో ముందుంచేందుకు అధికారు లందరూ కృషి చేయాలని రాష్ట్ర దేవాదాయ , ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఆత్మకూరు ఆర్‌డిఓ కార్యాలయంలో రెవెన్యూ మున్సిపల్, ఇరిగేషన్ , ఆర్ అండ్‌బి అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. తొలుత స్థానిక పాలిటెక్నిక్ కాలేజీ, ఆర్‌అండ్ బి , పంచాయతీరాజ్ అతిథిగృహాలను మంత్రి సందర్శించారు. కాలేజీలో మౌళిక వసతులు లేమిపై విద్యార్థులు మంత్రి దృష్టికి తెచ్చారు. స్పందించిన ఆయన వెంటనే తాగునీటి సౌకర్యం కల్పించాల్సిందిగా మున్సిపల్ కమీషనర్ ఫజుల్లాను ఆదేశించారు. రెండు వారాల్లో పని పూర్తిచేసి తనకు నివేదించాలని తక్షణ ఆదేశాలను జారీ చేశారు.శిథిలావస్థలో ఉన్న పంచాయతీరాజ్ అతిథిగృహాన్ని తొలగించి ఆధునిక వసతులతో నూతన నిర్మాణానికి తగు ప్రతిపాదనలు తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్‌డిఓ కార్యాలయంలో ప్రధాన శాఖల సమీక్ష సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ పదేళ్ళ క్రితం ఆత్మకూరు నూతన రెవెన్యూ డివిజన్‌గా ఏర్పడినప్పటికీ ఇంకా ఆస్థాయి అభివృద్ధికి నోచుకొనకపోవడం విచారకరమన్నారు. ఆత్మకూరును మున్సిపాల్టీగా అప్‌గ్రేడ్ చేసినప్పుడు భవిష్యతుత అవసరాల దృష్ట్యా రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా వందకోట్ల వ్యయంతో రక్షిత మంచినీటి వసతి సౌకర్యాలు కల్పించామన్నారు. అయినప్పటికీ బాలికలగురుకుల పాఠశాల , పాలిటెక్నిక్ కాలేజీ వంటి ప్రభుత్వ సంస్థలకు తాగునీటి సౌకర్యం కల్పించకపోవడం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. నియోజకవర్గంలో ని సమస్యలను ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరించడానికి అధికారులు తమవంతు సహకారం అందించాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలికట్టుగా పనిచేసి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. అధికారులు శాఖల వారీగా ప్రణాళికలు రచించుకొని సంసిద్ధంగా ఉండాలన్నారు. ఆత్మకూరు పట్టణంలోని రెవెన,ఊ్య మున్సిపల్ శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ స్థలాలను గుర్తించి కాపాడాలన్నారు. వర్షాకాలం రాబోతున్నందున చెరువులు, కాలువల్లో పూడిక తీత, గుర్రపుడెక్క తొలగింపు వంటి మరమ్మత్తులు పనులు పూఉర్తిచేసి రైతాంగానికి అండగా నిలవాలని ఇరిగేషన్ అధికారులను మంత్రి ఆదేశించారు. ఆర్‌డిఓ మధులత, మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు, టిడిపి నాయకులు ధనుంజయరెడ్డి, ఇరిగేషన్ ఎస్ఇ కృష్ణమోహన్,

## ఏపీఎస్పీడీసీఎల్ యాప్‌తోనే బిల్లులు చెల్లించాలి



**నెల్లూరు జూలై 2, ప్రభాతవార్త-వైద్యం :** నెల్లూరు జిల్లాలోని విద్యుత్‌శాఖ వినియోగదారులు విద్యుత్ బిల్లులను ఏపీఎస్పీడీసీఎల్ మొబైల్ యాప్, డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఏపీఎస్పీడీసీఎల్.ఇన్ ద్వారా మాత్రమే చెల్లించాలని విద్యుత్‌శాఖ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీరు వి విజయన్ తెలిపాడు. మంగళవారం నగరంలోని విద్యుత్ భవన్‌లోని విజయన్ చాంబర్లో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల మేరకు ఇకపై వినియోగదారులు ఫోన్‌పే, గూగుల్‌పే, పేటీఎమ్‌లతోపాటు, ఇతర యూపీఐ యాప్‌ల ద్వారా నేరుగా బిల్లులు చెల్లించే అవకాశం లేదన్నాడు. అయితే ఎపీఎస్పీడీసీఎల్, వెబ్‌సైట్ ద్వారా బిల్ డెస్క్‌కి అనుసంధానమైన ఫోన్‌పే, గూగుల్‌పే, పేటీఎమ్‌లతోపాటు ఇతర యూపీఐ యాప్‌లు, నెట్ బ్యాంకింగ్, క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు, వాలెట్ కార్డు, క్యాష్‌కార్డుల ద్వారా బిల్లులను చెల్లించవచ్చన్నాడు. గూగుల్ ప్లే స్టోర్‌లో సౌత్ పవర్ యాప్‌ని డౌన్లోడ్, వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. ఏపీఎస్పీడీసీఎల్.ఇన్‌లో చెల్లించవచ్చన్నారు.

## సోమిరెడ్డి నివాసానికి పోటెత్తుతున్న బాధితులు



**మనుబోలు, జూలై 2, ప్రభాతవార్త :** సర్వేపల్లి నియోజకవర్గంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కూటమి అభ్యర్థిగా గెలుపొందినప్పటి నుండి నెల్లూరులోని గాంధీ నగర్‌లోని ఆయన నివాసం ఇంకా రద్దీ తగ్గలేదు. గెలిచిన వారం రోజులు ఆయనకు శుభాకాంక్షలు చెప్పేందుకు, అభినందించేందుకు పార్టీ నాయకులు, బంధువులు, స్నేహితులు, అధికారులు ఇంటికి వెళ్లి పూలమాల వేయడం, శాలువాలు కప్పడం సహజంగా జరిగింది. అనంతరం సర్వేపల్లి నియోజకవర్గంలో ఐదు సంవత్సరాల పాటు వైకాపా ప్రభుత్వ హయాంలో ఇబ్బందులు పడి కేసుల్లో ఇరుక్కుని అధికార పార్టీతో సమస్యల్లో ఇరుక్కున్న అనేక మంది బాధితులు తమకు జరిగిన అన్యాయానికి న్యాయం చేయాలంటూ ఎమ్మెల్యే సోమిరెడ్డి నివాసానికి క్యూకడుతున్నారు. ఉదయం 7గంటల నుండి రాత్రి 7గంటల వరకు సోమిరెడ్డి నివాసం బాధితులతో కిక్కిరిసి పోతుంది. దీంతో సోమిరెడ్డికి ఊపిరి సలుపుకోనివ్వడం లేదు. ఇంతకముందు ప్రభుత్వాలు పని చేసినప్పుడు ఏదొక బదిలీ కోసమే, ఏదొక సిఫార్సు కోసమో ఎమ్మెల్యే నివాసానికి వెళ్లిన సందర్భాలు ఉండేవి. ఇప్పుడు ఈ ఐదేళ్లలో సర్వేపల్లి నియోజకవర్గంలో పొదలకూరు, మనుబోలు, వెంకటాచలం, ముత్తుకూరు, తోటపల్లిగూడూరు నుండి బాధితులు సోమిరెడ్డి నివాసాన్ని చుట్టుముట్టడం గమనార్హం. ఈ ఐదేళ్ల అధికార పార్టీలోని వైకాపా ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు, కేసులు, ఇబ్బందులు పెట్టే సమస్యల గురించి సోమిరెడ్డి చెప్పున్న బాధితులను చూసి ఆయన చాలా విచారం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నిత్యం వచ్చే బాధితులను చూసి చలించిపోతున్నారు. ఎప్పటికప్పుడూ తాజాగా పెరుగుతున్న బాధితుల సమస్యలు పరిష్కరించేందుకు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కొత్త ప్రణాళిక చేసినట్లు సమాచారం. నియోజకవర్గంలోని మండలాల నుండి బాధితులు తన నివాసానికి రిస్కుపడి రాకుండా ఒక్కో రోజు ఒక్కో మండలంలో తానే స్వయంగా సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని చంద్రమోహన్‌రెడ్డి ప్రకటించారు. త్వరలో నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో, వారానికి ఒక్కో రోజు ఒక్కో మండలంలో అర్జీలు తీసుకుని సమస్యలు పరిష్కరిస్తానని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు.

## టీడీపీ అంటేనే క్రమశిక్షణకు మారుపేరు



**సైదాపురం, జూలై 2, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అంటేనే క్రమశిక్షణకు మారు పేరు అని, ప్రతి ఒక్కరూ పార్టీలో క్రమశిక్షణ కలిగి ఉండాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి తెలిపారు. సైదాపురంలోని పార్టీ కార్యాలయంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దగ్గర నుంచి గవర్నమెంట్ ఉన్నా లేకున్నా ఒకే విధంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు క్రమశిక్షణతో ఉండటం జరుగుతుందని తెలిపారు. అయితే ఈ మధ్య ఎలక్షన్ ముందు కొంత మంది నాయకులు పార్టీలో చేరి పార్టీ సిద్ధాంతాలను ఉల్లంఘిస్తున్నారని అన్నారు. మండల పరిధిలోని దేవరవేమూరు పంచాయతీకి సంబంధించి ఎలక్షన్ ముందు ఇతర పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరి సరిగ్గా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా పార్టీలో ముందు నుంచి ఉన్న నాయకులను వ్యక్తిగతంగా విమర్శించిన ఆరుగుంట ప్రసన్నకుమార్‌రెడ్డి, ఆరుగుంట రమేష్‌రెడ్డిలను వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు క్రమశిక్షణ చర్యల్లో భాగంగా పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగిందని కట్టా మోహన్‌కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు రైతు ఉపాధ్యక్షుడు కోడూరు సుబ్రహ్మణ్యంరాజు, మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రాజు, మండల ఉపాధ్యక్షుడు నలమారు వెంకటేశ్వర్లురెడ్డి, మండల రైతు అధ్యక్షుడు కేపీ రాజు, సీనియర్ నాయకులు రమణయ్య నాయుడు, హరినాథ్‌రెడ్డి, సురేంద్ర, కిరణ్‌కుమార్, దయాకర్‌రెడ్డి, విజయశేఖర్‌నాయుడు, రమేష్‌బాబు, కోటయ్య నాయుడు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ



**సంగం జూలై 2 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన సంగంలోని పిహెచ్‌సి పరిధిలో డాక్టర్ శ్రీనివాసులురెడ్డి నేతృత్వంలో సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతు ప్రస్తుతం వాతావరణం మారిందని, డయోరియా, డెంగ్యూ వంటువి ప్రబలే అవకాశం ఉందని ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఇండ్ల చుట్టుపక్కల మురిగి నీరు లేకుండా చూసుకోవాలని, దోమలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత కూడా పాటించాలని అన్నారు. ఈకార్యక్రమంలో వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యసభ సభ్యులు బియంఆర్ పుట్టిన రోజు వేడుకలు



**కావలి రూరల్, జూలై 2 ప్రభాతవార్త :** రాజ్యసభ సభ్యులు, కావలి మాజీ ఎమ్మెల్యే, బియంఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత బీద మస్తాన్‌రావు జన్మదిన వేడుకలు మంగళవారం బియంఆర్ అభిమాని గోళ్ళ మురళి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కావలి రూరల్ మండలం మన్నంగిదిన్నె గిరిజన కాలనీలో గిరిజనుల సమక్షంలో జన్మదిన కేక్‌ను కట్ చేసి బాణాసంచా పేల్చి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం 300 మంది గిరిజనులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి కావలి ఎయంసి మాజీ ఛైర్మన్ దేవరాల సుబ్రమణ్యం, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నగళ్ళ శ్రీనివాస కిరణ్‌లు ముఖ్యఅతిధులుగా పాల్గొని మాట్లాడారు. బీద మస్తాన్‌రావు ఎంతో మంది నిరుద్యోగులకు వివిధ విభాగాలలో ఉద్యోగాలు ఇప్పించి వారి జీవితాలలో వెలుగులు నింపారన్నారు. బియంఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద, బడుగు, బలహీన వర్గాల వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించి వారికి వెలుగులు నింపారన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి అందరి అభిమానాన్ని చూరగొన్నారన్నారు. ఆయన పుట్టిన రోజు వేడుకలను గిరిజనుల మధ్య జరుపుకోవడం చాలా సంతోషంగా వుందన్నారు. బియంఆర్ ఆయురారోగ్యాలతో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలన్నారు. మరెన్నో పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు షేక్ ఖలీల్, మాజీ సర్పంచ్ మందా మధు, శ్రీనివాసులు, రాంబాబు, బియంఆర్ ఆఫీస్ సిబ్బంది ప్రసాద్, సుధాకర్, బాషా, బియంఆర్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలేరమ్మ తల్లి సన్నిధిలో పూజలు



**బుచ్చి జూలై 2 ప్రభాతవార్త :** పెన్షన్ల కార్యక్రమం ఎంతో విజయవంతంగా పూర్తి అయిన సందర్భంగా బుచ్చిరెడ్డిపాళెం 17 వవార్డు కౌన్సిలర్ తాళ్ళ వైష్ణవి, చేనేత సొసైటీ మాజీ ఛైర్మన తాళ్ళ నరసింహస్వామి నాయకులతో కలిసి పోలేరమ్మ సన్నిధిలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని, వేమిరెడ్డి ప్రభాకం రెడ్డి ఎంపి కావాలని, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఎమ్మెల్యే కావాలని తాము పోలేరమ్మను మొక్కొకొని వున్నామని ఆ తల్లి అన్ని నెరవేర్చిందని, పెన్షన్ల కార్యక్రమం కూడా విజయవంతం గా జరిగిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబునాయుడు సిఎంగా ఈ రాష్ట్రం, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నాయకత్వంలో జిల్లా, ఎమ్మెల్యేగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నాయకత్వంలో కోవూరు నియోజకర్గం అభివృద్ధి కావాలని ఆయన పోలేరమ్మ తల్లి సన్నిధిలో కోరుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపినాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న జూపల్లి



**వింజమూరు, జూలై2, ప్రభాతవార్త :** వింజమూరు సొసైటీ మాజీ చైర్మెన్ జూపల్లి రాజారావ్ మంగళవారం గంగ మిట్టలోని ఒక వికలాంగురాలికి ఆర్థిక సాయమందించి మానవత్వం చాటుకున్నారు. గంటమిట్టలో నివాసముంటున్న ఖాజావలి-మస్తాన్‌బీ దంపతులకు ఇద్దరు ఆడపిల్లలు కాగా పెద్దమ్మాయికి వివాహమైంది. చిన్నకుమార్తె దౌలాబి వికలాంగురాలు కావడంతో వివాహం కాలేదు. రెండేళ్ళక్రితమేదౌలాబి తండ్రి మృతిచెందగా ఇటీవల తల్లి కూడా మృతిచెందింది. ఈవిషయం తెలుసుకున్న సొసైటీ మాజీ చైర్మెన్ జూపల్లి రాజారావ్ తన స్నేహితుడు రసూల్‌తో కలసి దౌలాబి ఇంటికి వెళ్ళి 10వేల రూపాయల ఆర్థికసాయమందజేశారు. ఈకార్యక్రమంలో సుభాని, ఫరీద్, మహబూబ్‌బాషా, జిలానీ, బాదుల్లా, అర్షద్ తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి దాడిచేసి గాయపరచారు



**జలదంకి, జూలై2, ప్రభాతవార్త :** జలదంకి మండలం అన్నవరం గ్రామానికి చెందిన కె మాల్యాద్రిరెడ్డి ఒంటరిగ నిద్రిస్తున్న సమయంలో అదే గ్రామానికి చెందిన రమణారెడ్డి, మల్లికార్జునరెడ్డి, మధుసూదనరెడ్డి, రాజమ్మలు సోమవారం రాత్రి దాడిచేసి గాయపరచారు. బాదితుడి కదనం మేరకు పాతకక్షల నేపద్యంలో వారు తనపై మూకుమ్మడి దాడకి పాల్పడ్డారని ఆరోపించాడు. గతంలో కూడా రాజకీయ కారణాల తో అనేక మార్లుతనపై దౌర్జన్యానికి పాల్పడ్డారని వాపోయాడు. అప్పట్లో అదికారపక్షం నేతల ప్రోద్బలంతో వేదించారని ఇపుడు మరోమారు ఇంట్లో ఎవరూలేనిసమయంలో అదికూడా రాత్రివేళ కొట్టిగాయపరాచారని తెలిపాడు. అకారణంగ తనపై దాడిచేసిన వైనంపై జలదంకి పోలీసు ఫిర్యాదు చేశానని వారిపై చట్టపరమైన చర్యలుతీసుకొని న్యాయం చేయాలని బాదితుడు వేడుకున్నాడు.

## విద్యతోనే ఉజ్వల భవిత



**జలదంకి, జూలై2 ప్రభాతవార్త :** చిన్నతనంనుంచే విద్యార్థులు చదువులపట్ల శ్రద్ధకనపరచి చదివితే బంగారు భవిషత్ వుంటుందని ఎంఇఒ నాగేశ్వరరావు పేర్కొన్నారు. జలదంకి మండలం బ్రాహ్మణక్రాక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో మంగళవారం నేను బడికిపోతా కార్యక్రమం చేపట్టారు ఈసందర్భంగ విద్యార్థినీ, విద్యార్థులతో గిరిజన కాలనీలో ర్యాలి చేపట్టి మానవహారం ఏర్పాటుచేశారు. బడిఈడు పిల్లలు బడులలోనే వుండాలిఅన్న నినాదాలు చేశారు. ఈసందర్భంగ తల్లిదండ్రులకు అవగాహ కల్పించారు. ఈసందర్భంగ ఎంఇఒ మాట్లాడుతు ప్రతి ఒక్కరు అక్షరాస్యులైనపుడే అన్నివిధాల అభివృద్ధి చెందుతారన్నారు. అలాగే పిల్లలకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను భోధించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయురాలు జయలలిత మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం బడిఈడు పిల్లలందర్ని పాఠశాలలో చేర్పించాలన్న మహత్తర లక్ష్యంతో ఈకార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. కావున మీపల్లల్ని బడులకు పంపించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, సిఆర్ఎంటి వెల్ఫేర్ అసిసెంట్లు, ఎస్ఎంసి చైర్మన్ తదితరులు పాల్గొన్నారు. కాగా 10మంది డ్రాపౌటు పిల్లల్ని బడిలో చేర్పించారు.

## శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం 15,58,290 రూపాయలు



**బిట్రగుంట, జూలై 2 ప్రభాతవార్త :** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో మంగళవారం హుండీ లెక్కింపు జరిగిందని దేవస్థాన కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణ తెలిపారు. 95 రోజులకు గాను హుండీల ద్వారా 15 లక్షల 58 వేల 290 రూపాయలు ఆదాయం వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కందపురి(కందుకూరు) జనార్దన్ స్వామి టెంపుల్ ఈవో వై.భైరగి చౌదరి, బ్యాంక్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అవ్వతాత కళ్ళల్లో ఆనందం



**వింజమూరు, జూలై2, ప్రభాతవార్త :** తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన పెన్షన్ పంపిణీ హామీని నిలబెట్టుకొని అవ్వ, తాతల కళ్ళల్లో పెన్షన్ పండుగను చూశామని తెలుగుదేశం జిల్లా కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం బొమ్మరాజు చెరువు గ్రామంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం సచివాలయ సిబ్బందితో కలసి పెన్షన్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ పంపిణీ నగదును అందజేస్తున్న సమయంలో వారి కళ్ళల్లో ఆనందం కన్పిస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న నాయకుడన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా 5కార్యక్రమాలకు సంతకం చేశారని. అందులో పెన్షన్‌ప ంపిణీ ఒకటన్నారు. పెన్షన్‌దారులకు ఇకనుండి ప్రతి నెల 4వేల రూపాయలు, వికలాంగులకు 6వేల రూపాయలు పెన్షన్ అందుతుందన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నాయకత్వంలో ఉదయగిరి నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తా_రన్నారు. తెలుగుదేశంపార్టీ మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్, వార్డు సభ్యులు కె.జ యలక్ష్మి, టిడిపి మాజీ బిసి సెల్ అధ్యక్షుడు చల్లా మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయండి



**వింజమూరు, జూలై2, ప్రభాతవార్త :** ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఏర్పడి జులై 27కు 30ఏళ్ళు పూర్తయిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టే ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సూరిపాక ఉదయకృష్ణమాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఆర్‌అండ్‌బి విశ్రాంతి భవనంలో ఎంఎస్‌పి మండల ఇన్‌చార్జ్ గోచిపాతల ఆనంద్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్‌పి జాతీయ నాయకుడు గొల్లపల్లి శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు పందిటి అంబేద్కర్ మాదిగ లు హాజరయ్యారు. ఈసందర భ ంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు ఈనెల 27న రెండు తెలుగు రాష్ట్రాల్లో మాదిగల ఆత్మగౌరవ కవాతును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల నూతన కమిటీ నిర్మాణాలు కూడా చేపడతామన్నారు. అందులో భాగంగా నూతన మండల కమిటీ అధ్యక్షుడిగా మలబంటి సుధాకర్, అధికార ప్రతినిధి వడ్లపల్లి బాలపెంచలయ్య, ప్రధాన కార్యదర్శిగా గంగపట్ల నాగరాజు, అంకి ఇసాక్, మల్లెల రాజశేఖర్, మలబంటి బాలకృష్ణ, గంగపట్ల వెంగళరావ్, ఎంఎస్‌పి మండల అధ్యక్షుడిగా జి.సురేష్, అధికార ప్రతినిధులుగా జి.చినపెంచలయ్య, అమ్మనబోలు నగేష్, ప్రధాన కార్యదర్శులుగా అంకి వెంకటరత్నం, చెంచుల రాకేష్, మాతంగి పెంచలయ్య, అంకి రాజేష్, జి.మధు, జి.సుందరం, జి.మురళి, జి.నాగరాజు, బి.వెంగళకృష్ణ తదితరులను నూతనకమిటీగా ఎంపిక చేశారు. నూతనంగా ఎన్నికైన ప్రతి ఒక్కరూ మాదిగల కవాతును జయప్రదం చేసేందుకు కృషి చేయాలన్నారు. ఎంఎస్‌పి సీనియర్‌నాయకులు కృష్ణయ్య, సుధాకర్, తిరుమలేష్, రాఘవేంద్ర, ప్రసాద్, పోలయ్య, మదన్, కిషోర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం దందాకి చెక్ పెడతారా

**ఉలవపాడు, జూలై 2, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలం కందుకూరు నియోజకవర్గంలో రేషన్ బియ్యం దందా వ్యాపారానికి రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తులు పోటీ పడుతున్నట్లు ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వ పెద్దల అండదండలతో రేషన్ బియ్యం మాఫియా తమ హవా నడిపిస్తుంటుందని అందరికి తెలిసిన విషయమే. ప్రభుత్వం చౌకధరల డిపోల ద్వారా పేదలైన వారికి పట్టెడన్నం పెట్టాలనే ఆలోచనలతో సబ్సిడీ బియ్యం పంపిణీ చేస్తుంది. కానీ ఆ బియ్యం నాసిరకంగా ఉండటంతో చాలా మంది లబ్దిదారులు రేషన్ బియ్యానినన తమ సమ్మతితో విక్రయించడంతో రేషన్ బియ్యం మాఫియా ఇదే అదునుగా చేసుకుని ఏకంగా రేషన్ షాపుల ద్వారా కూడా బియ్యాన్ని కొనుగోలు చేసి అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. దీనితో ఇప్పుడు ప్రభుత్వ పెద్దల అండదండలతో ఈ రేషన్ బియ్యం అక్రమ దందా కోసం రాజకీయ పార్టీలో కొందరు పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది. ఈ రేషన్ బియ్యం మాఫియా కందుకూరు నియోజకవర్గంలో ముఠాలుగా నెల మొదలు కాగానే బయలుదేరుతున్నట్లు తెలుస్తోంది. మరో పక్క ఏపి పౌర సరఫరాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ రాష్ట్రంలో రేషన్ బియ్యం అక్రమ రవాణాకి చెక్ పెట్టాలనే ఉద్దేశంతో తనిఖీలు చేస్తూ అక్రమ రేషన్ బియ్యం రవాణా పై ఉక్కుపాదం మోపుతున్నారు. ఉలవపాడు మండలంలో రేషన్ బియనయం కొనుగోలు, రవాణా చేయటానికి సంసిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. సంబంధిత శాఖ మంత్రి తనిఖీల వల్ల అక్రమ రేషన్ బియ్యం రవాణా ఆగేనా లేక కొనసాగేనా మరి ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే.

## ట్రావెల్ బస్సులో 80 లక్షలు చోరీ చేసిన దుండగులు

**కావలి, జూలై 2 ప్రభాతవార్త :** ట్రావెల్ బస్సులో ప్రయాణిస్తున్న హరనాథ్‌రెడ్డి వద్ద వున్న 80 లక్షల రూపాయల నగదును గుర్తు తెలియని దుండగులు అపహరించిన సంఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. కావలి సమీపం వద్ద గ్రాండ్ దాబా వద్ద బస్సులో నుంచి మూత్రవిసర్జనకు దిగిన హరనాథ్‌రెడ్డి వద్ద వున్న రెండు బ్యాగుల్లోని 80 లక్షల రూపాయల నగదు చోరీకి గురైనట్లు మంగళవారం కావలి రూరల్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసరావు గౌడ్ మాట్లాడుతూ కడప జిల్లా చాపాడు మండలం ఓబుల్‌రెడ్డిపేటకు చెందిన చింతకుంట చెన్నకేశవరెడ్డి బిజి కన్‌స్ట్రక్షన్స్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్‌లో స్టోర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడన్నారు. జులై 1వ తేది చెన్నకేశవరెడ్డి, అకౌంటెంట్ హరినాథ్‌రెడ్డిలు కలిసి మంగళగిరిలోని కెకె కంఫోర్ట్ ఓనర్ వద్ద 80 లక్షలు తీసుకొని ట్రావెల్ బస్సులో విజయవాడ నుండి చెన్నైకు బయలు దేరారన్నారు. అదే రోజు సాయంత్రం 6.45 గంటలకు కావలి నేషనల్ హైవే గ్రాండ్ దాబా వద్ద బస్సు ఆగిందన్నారు. ఆ సమయంలో అకౌంటెంట్ అయిన హరినాథ్‌రెడ్డి మూత్ర విసర్జన కోసం బస్సు దిగి వెళ్లాడన్నారు. ఆ తర్వాత చెన్నకేశవరెడ్డి కూడా మూత్ర విసర్జనకు పోయి వచ్చి చూసే సరికి హరినాథ్‌రెడ్డి స్పృహలో లేనట్లు అతని దగ్గర వున్న రెండు బ్యాగుల్లోని 80 లక్షల రూపాయలు గుర్తు తెలియని దొంగలు దొంగిలించారని బాధితులు ఫిర్యాదు చేశారన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు

# ఆర్‌ఎస్‌ఆర్ స్కూలు బస్సు ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలి

### పిడిఎస్‌యు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కరవది భాస్కర్ డిమాండ్

**కావలి, జూలై 2 ప్రభాతవార్త :** ఆర్‌ఎస్‌ఆర్ ఇంటర్నేషనల్ స్కూలు బస్సు ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించాలని పిడిఎస్‌యు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కరవది భాస్కర్ డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల వద్ద రోడ్డు డివైడర్‌ను పగులగొట్టడంతో ప్రమాదం జరిగిందన్నారు. అందుకు కారకులైన నేషనల్ హైవే, పాఠశాల యాజమాన్యంపై వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మృతి చెందిన క్లీనర్ కుటుంబానికి 5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. గాయాలపాలైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. ప్రమాదం జరగడానికి పాఠశాల ముందు వున్న రోడ్డు డివైడర్‌ని పగులగొట్టి దారి వేయడమే ప్రధాన కారణమన్నారు. ఆర్‌ఎస్‌ఆర్ ఇంటర్నేషనల్ పాఠశాల యాజమాన్యం రోడ్డు డివైడర్‌ని పగులగొట్టి ఆనాడు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారన్నారు. దాని వల్లే ప్రమాదం చోటుచేసుకుందన్నారు. పాఠశాల యాజమాన్యం అధికార అహంతో జాతీయ రహదారి అధికారులను ప్రలోభపెట్టో, బెదిరించో వేసుకున్న రోడ్డు ఒకరి మృతికి కారణమైందన్నారు. చిన్నారి విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారన్నారు. రోడ్డు డివైడర్‌ను పగులగొట్టిన వెంటనే అఖిలపక్షం తరపున ఇది సరైంది కాదని భవిష్యత్‌లో ప్రమాదాలకు దారితీస్తుందని చెప్పడం జరిగిందన్నారు. మూసివేయాలని నేషనల్ హైవే అధికారులకు విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. అయితే వారు పట్టించుకోలేదన్నారు. అందువల్లే ఈ ప్రమాదం జరిగిందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వేసిన దారిని మూసివేయాలన్నారు. హైవేలో ప్రమాదాల నివారణకు అధికారులు మరింత కఠినంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. స్కూలు బస్సుల ఫిట్‌నెస్‌లపై ఆర్టీవో అధికారులు నిత్యం తనిఖీలు చేయాలని కోరారు.

**మృతి చెందిన క్లీనర్ కుటుంబానికి 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి :** ఎస్ఎఫ్ఐ ఆర్‌ఎస్‌ఆర్ ఇంటర్నేషనల్ పాఠశాల బస్సు ప్రమాదంలో మృతి చెందిన క్లీనర్ కుటుంబానికి పాఠశాల యాజమాన్యం 10 లక్షల రూపాయలు చెల్లించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి హర్ష, కావలి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పి.మవీన్, వై.ఉదయ్‌లు డిమాండ్ చేశారు. పాఠశాల బస్సు ప్రమాదంలో క్షతగాత్రులైన విద్యార్థుల్ని వైద్యశాలలో పరామర్శించారు. తల్లిదండ్రులతో మాట్లాడారు. విద్యార్థుల వైద్య ఖర్చుల్ని పాఠశాల యాజమాన్యం భరించాలన్నారు. పాఠశాల యాజమాన్యంపై కేసులు నమోదు చేయాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

**పాఠశాల బస్సు ప్రమాదం తనను ఎంతో బాధపెట్టింది :** కాంగ్రెస్ పార్టీ నేత కావలి ముసునూరు సమీపంలో జరిగిన ఆర్‌ఎస్‌ఆర్ ఇంటర్నేషనల్ స్కూలు బస్సు ప్రమాదం తనను ఎంతగానో బాధపెట్టిందని కాంగ్రెస్ పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పొదలకూరి కళ్యాణ్ తెలిపారు. ఈ సంఘటనలో క్లీనర్ చనిపోవడం బాధాకరమన్నారు. గాయపడిన చిన్నారి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. పాఠశాలల బస్సులన్ని కండీషన్‌లో వుండేలా చర్యలు చేపట్టాలన్నారు.

**పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి:** విద్యార్థి సంఘాలు ఆర్‌ఎస్‌ఆర్ ఇంటర్నేషనల్ స్కూలు యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, ప్రమాదంలో గాయపడ్డ విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని అఖిలపక్ష విద్యార్థి సంఘాలు టిఎన్ఎస్ఎఫ్, ఎబివిపి, ఎస్ఎఫ్ఐ, ఎఎస్ఎఫ్ఐ, నేతలు డిమాండ్ చేశారు. వైద్యశాలలో చికిత్స పొందుతున్న విద్యార్థుల్ని పరామర్శించారు. విద్యార్థులకు అండగా వుంటామని తెలిపారు. లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తూ గత ప్రభుత్వ అధికారాన్ని



అడ్డుపెట్టుకొని అనధికారికంగా డివైడర్‌ని కూల్చివేసిన యాజమాన్యంపై కఠిన చర్యలు గైకొనాలని డిమాండ్ చేశారు. ప్రాణం కోల్పోయిన క్లీనర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు.

**క్షతగాత్రులైన విద్యార్థులకు వైద్య ఖర్చుల్ని యాజమాన్యం భరించాలి:** సిపియం నేత మంగళవారం జరిగిన పాఠశాల బస్సు ప్రమాదంలో గాయపడ్డ విద్యార్థుల వైద్య ఖర్చుల్ని పాఠశాల యాజమాన్యం భరించాలని సిపియం కావలి పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య డిమాండ్ చేశారు. మృతి చెందిన క్లీనర్ కుటుంబానికి 10 లక్షలు పాఠశాల యాజమాన్యం చెల్లించాలని కోరారు. జరిగిన ప్రమాద ఘటనపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాఠశాల యాజమాన్యంపై చర్యలు చేపట్టాలన్నారు. వైద్యశాలలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు తిరుపాలు, బి.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇసుకను అందుబాటులోకి తెచ్చి భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి



**బిట్రగుంట, జులై 2 ప్రభాతవార్త :** ఇసుకను అందుబాటులోకి తెచ్చి భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని సిపియం మండల కార్యదర్శి కె.చినవెంకయ్య డిమాండ్ చేశారు. బోగోలు మండల సిపియం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల కోడ్ ముగిసి రెండు నెలలు కావస్తున్నా బహిరంగ మార్కెట్లో ఇసుకపై ఆంక్షలు ఎత్తివేయకపోవడంతో భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలు వీధిన పడ్డాయని తెలిపారు. తక్షణమే ఇసుకపై ఆంక్షలు ఎత్తివేసి నిర్మాణాలు విరివిగా జరిగేటట్లు చూడాలని కోరారు. ఉపాధి హామీ పథకం కింద 200 రోజులు పనిదినాలు కల్పించి 400 రూపాయలు వేతనం తగ్గకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో మండల సిఐటియు కార్యదర్శి చల్లా నరహరి, భవన నిర్మాణ సంఘాల నేతలు, కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధుల్ని పెన్షన్ల పంపిణీలో విస్మరించడం అన్యాయం



**బిట్రగుంట, జులై 2 ప్రభాతవార్త :** ప్రజాప్రతినిధుల్ని సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో విస్మరించడం అన్యాయమని మండల వైసిపి అధ్యక్షులు మద్దిబోయిన వీరరఘు విమర్శించారు. మండల పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధుల చేత పంపిణీ చేయకుండా కేవలం నాయకుల చేత పంపిణీ చేయడం దురదృష్టకరమన్నారు. శాసనసభ్యుల్లాగానే సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జెడ్పీటీసీ కూడా ప్రజలచే ఎన్నుకోబడ్డ వారన్నారు. ఇకనైనా ప్రభుత్వ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులకు ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముసునూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో బోగోలుకు చెందిన దేవరాల చిన్నకొండయ్య మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ ఘటనపై స్థానిక శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి స్పందించి మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు గాయపడ్డ విద్యార్థుల్ని పరామర్శించి మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. అలాగే ఈ ఘటనపై మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కూడా స్పందించడం జరిగిందన్నారు. మృతుని కుటుంబాన్ని ఆదుకోవడంతో పాటు విద్యార్థులకు మెరుగైన వైద్యాన్ని అందించేలా చర్యలు తీసుకున్నారన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, ఎంపిపి మేకల సుజాత, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, వైసిపి నేతలు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పాలిట దేవుడు సియం నారా చంద్రబాబునాయుడు



**కావలి రూరల్, జులై 2 ప్రభాతవార్త :** దివ్యాంగులకు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్‌లను పెంచి వారి జీవితాలనే మార్చిన దివ్యాంగుల దేవుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని ఆయనకు దివ్యాంగులు జీవితాంతం రుణపడి వుంటారని తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి, కావలి ముసునూరు దివ్యాంగుల కాలనీ అధ్యక్షులు మండవ వెంకట్రావు తెలిపారు. దివ్యాంగుల పెన్షన్ 6 వేల రూపాయలకు పెంచిన సందర్భంగా మంగళవారం మండవ వెంకట్రావు ఆధ్వర్యంలో కావలి ఏరియా వైద్యశాల వద్ద సియం నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని దివ్యాంగులతో కలిసి చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఏరియా వైద్యశాలలోని రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన మండవ వెంకట్రావును ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా మండవ మాట్లాడుతూ మా కోర్కెలు నెరవేర్చిన దేవుడు సియం నారా చంద్రబాబునాయుడు అని తెలిపారు. మమ్మలను సమాజం చిన్నచూపు చూస్తుంటే అమ్మ లాగా అన్నం పెట్టి నాన్న లాగా నీడను ఇచ్చి తోబుట్టువు లాగా ఆప్యాయతను పంచి దివ్యాంగుల గౌరవాన్ని పెంచిన దివ్యాంగుల దేవుడు సియం చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, పట్టణ టిడిపి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుత్తికొండ కిషోర్‌బాబు, జ్యోతిబాబురావు, కావలి నియోజకవర్గ దివ్యాంగుల అధ్యక్షుడు నన్నూరి మాధవరావు, దివ్యాంగుల నేతలు షేక్ మాబూబాషా, బోళ్ల వేణు, తాళ్లూరు సోమయ్య, తల్లిబోయిన శ్రీనివాసులు, సుబ్రమణ్యం, రామయ్య, మరియమ్మ, పోలమ్మ, వెంకటేశ్వర్లు, ప్రళయకావేరి రాజు, దివ్యాంగులు వంద మంది పాల్గొన్నారు.

## హిందువులకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి



**నెల్లూరు జులై 2, ప్రభాతవార్త-వైద్యం :** నిన్న పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్‌గాంధీ హిందువులపై చేసిన వ్యాఖ్యలకు, వారికి బహిరంగ క్షమాపణ చెప్పాలని భారతీయ జనతా పార్టీ యువమోర్చా జిల్లా అధ్యక్షుడు గుత్తా అశోక్‌నాయుడు డిమాండ్ చేశాడు. మంగళవారం నగరంలోని వీఆర్‌సీ కూడలిలో అశోక్‌నాయుడు ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మని దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు దృష్ట్యా చర్చలు జరగాల్సిన పార్లమెంటులో హిందువులపై అనుచిత వ్యాఖ్యలు చేసి, వారి మనోభావాలు దెబ్బతినేలా ఉండడం హేయమన్నాడు. కాంగ్రెస్ పార్టీ దేశంలో టెర్రరిజాన్ని పెంచి పోషించిందన్నాడు. ఆపార్టీ అధికారంలో ఉన్నప్పుడు దేశంలో అనేకచోట్ల బాంబు బ్లాస్టులు జరిగాయని ఆయన గుర్తుచేశాడు. బీజేపీ, ప్రధాని నరేంద్రమోదీ ప్రధానిగా పగ్గాలు చేపట్టాక ఉగ్రవాదాన్ని అణచివేశాడన్నాడు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన దాడులు బీజేపీ అధికారంలోకి వచ్చాక బాంబు బ్లాస్టులు అనేవే జరగలేదని అశోక్ వక్కాణించాడు. ఏదిఏమైనా రాహుల్‌గాంధీ తక్షణమే హిందువులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు మురుగ నరేష్, తాళ్ళూరు నవీన్‌కుమార్, మాచిరాజు వెంకటేష్, పి సాయికృష్ణయా దవ్, కృష్ణసాయి, గుండ్లపల్లి భరత్‌కుమార్‌యాదవ్, కందికట్ల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవు



**కోవూరు, జులై 2 ప్రభాతవార్త :** నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక, మట్టి రవాణా చేస్తే అటువంటి వాహనాలపై శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని కోవూరు సీఐ టీవీ శ్రీనివాసరావు తెలిపారు. కోవూరులోని సర్కిల్ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ కోవూరు సర్కిల్ పరిధిలోని కోవూరు, ఇందుకూరుపేట మండలాలకు సంబంధించి రీచ్‌ల నుంచి ఇసుక తరలింపు విషయంలో ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చేంత వరకు ఎవరు కూడా ఇసుకను అక్రమంగా తరలించరాదన్నారు. ఎవరైనా ఇటువంటి చర్యలకు పాల్పడితే అటువంటి వారిపై తగు చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపడం కూడా చట్టరీత్యా నేరమన్నారు.

## బీసీజీ వ్యాక్సిన్‌పై వృద్ధుల్లో అవగాహన పెంచాలి



**కోవూరు, జులై 2 ప్రభాతవార్త :** వృద్ధుల్లో రోగనిరోధక శక్తిని మరింత పెంచేందుకు ప్రతి గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిధిలో వేస్తున్న బీసీజీ వ్యాక్సినేషన్‌పై ప్రజల్లో మరింత అవగాహన పెంచేలా ఆశా కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాలనిజిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి డాక్టర్ బ్రిజిత అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామాల్లో జరుగుతున్న సర్వే కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన పెంచేలా దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా ప్రస్తుత సీజన్‌లో వచ్చే వ్యాధులపై ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించాలన్నారు. వారానికి రెండు పర్యాయాలు వేసే ప్రొటీన్ వ్యాక్సినేషన్ కూడా క్రమం తప్పకుండా వేయాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతపై కూడా అవగాహన కల్పించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని పారదర్శకంగా పాటించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నిరంజన్, డాక్టర్ ఇర్ఫాన్‌లు ఆశా కార్యకర్తలకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ కృష్ణమ్మ, సూపర్‌వైజర్ ఎస్‌కే ఇలియాజ్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు



**వేగూరు ( కోవూరు,) జులై 2 ప్రభాతవార్త :** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు పరిచేలా దృష్టి పెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పింఛన్‌దారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని వేగూరు గ్రామ సర్పంచ్ అమరావతి తెలిపారు. కోవూరు మండలం వేగూరు పంచాయతీలోని పలు ప్రాంతాల్లో మిగిలిన పింఛన్‌దారులకు పింఛన్ పంపిణీ చేసే కార్యక్రమాన్ని సచివాలయ సిబ్బంది సహకారంతో చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఉన్న ప్రభుత్వం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వాలంటీర్ల ద్వారా కాకుండా సచివాలయ సిబ్బందితో ఇవ్వాలని అప్పట్లో కోర్టు చెప్పినా అది సాధ్యం కాదని పింఛన్‌దారులను గత ప్రభుత్వం అనేక ఇబ్బందులకు గురి చేసిందన్నారు. అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా చొరవ తీసుకుని సచివాలయ ఉద్యోగుల చేతనే పింఛన్‌లు పంపిణీ చేసి శభాష్ అనిపించుకున్నారన్నారు. అనంతరం పింఛన్‌దారుల సహకారంతో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వేగూరు సుబ్బానాయుడు, కె. శ్రీనివాసులు, పంచాయతీ ఇన్‌చార్జి కార్యదర్శి అశోక్‌కుమార్, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## ఆస్పత్రికి వెళ్లి పింఛన్ పంపిణీ చేసిన సచివాలయ ఉద్యోగి



**కోవూరు, జులై 2 ప్రభాతవార్త :** కోవూరులోని 5వ సచివాలయ పరిధిలో ఉన్న అడపాల వెంకటేశ్వర్లు గుండెపోటుతో నెల్లూరులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం వెంకటేశ్వర్లు వృద్ధాప్య పింఛన్‌ను పొందుతున్నారు. విషయం తెలుసుకున్న సచివాలయ ఉద్యోగి చైతన్య ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి వెంకటేశ్వర్లుకు పింఛన్ అందించేలా చర్యలు చేపట్టారు. ఇందుకు చైతన్యను ఎంపీడీవో శ్రీరామాంజనేయులు, ఈవోపీఆర్డీ నాగూర్‌వలిలు ప్రత్యేకంగా అభినందించారు.

## సీజ్ చేసిన ట్రాక్టర్



**కోవూరు, జులై 2 ప్రభాతవార్త :** కోవూరు మండలం వేగూరు ప్రాంతం నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను మంగళవారం తెల్లవారుజామున కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ సీజ్ చేశారు. సీజ్ చేసిన వాహనాన్ని కోవూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

## నాణ్యతాప్రమాణాలతో మధ్యాహ్న భోజనం అందించాలి : ఉషారాణి



**అనంతసాగరం, జులై2, ప్రభాతవార్త :** నాణ్యతాప్రమాణాలతో మధ్యాహ్న భోజనం అందించాలని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఉషారాణి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అనంతసాగరం, గౌరవరం, కామిరెడ్డిపాడు, మంగుపల్లిలోని పాఠశాలలను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా విద్యార్థులకు యూనిఫాం ను, స్టూడెంట్ కిట్‌లను అందజేశారు. కామిరెడ్డిపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ గురించి నేను బడికి పోతాకార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యతాప్రమాణాలతో విద్యార్థులకు భోజన ం అందించాలని, విద్యార్థుల తల్లిదండ్రుల తో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని , పాఠశల అభివృద్ధిలో తల్లిదండ్రులకమిటీ పాత్ర , బాధ్యతలు గురించి తెలియజేయాలన్నారు. ఇతర పాఠశాలల్లో మిగిలి ఉన్న నిధులు మళ్లించి పనులు ఆగి ఉన్న పాఠశాలల పనులను ప్రారంభిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎంఇఓ-1 జానకిరామ్, ఎంఇఓ-2 కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలి



**కోవూరు, జులై 2 ప్రభాతవార్త :** పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యా బుద్ధులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను తల్లిదండ్రులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక అన్నారు. కోవూరులోని పెళ్లకూరు కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం అంగ న్‌వాడీ పిలుస్తోంది కార్యక్రమంలో భా గంగా చిన్నారులకు వ్యక్తిగత పరిశుభ్ర తపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి చేతుల పరిశుభ్రత, తదితర అంశాలపై ప్రత్యేకంగా అవగాహన చేసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న కార్యకర్తలు, ఆయాలు కేంద్రాల పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సమీప పాఠశాలలోని ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు.

## రెండోరోజు కూడా జెండాదిబ్బలో పెన్షన్ల పండుగ



**సంగం జులై 2 ప్రభాతవార్త :** సర్వరు మొరాయించడం..... లబ్ధిదారులు లేక పోవడం .... ఇలాంటి కారణాల వల్ల ఆగిన కొద్ది పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని మంగ ళవారం టిడిపి నాయకులు అధికారులతో కలిసి జెండాదిబ్బ గ్రామంలో పెన్షన్లు పంపిణీ చేశారు. టిడిపినాయకులు కంచర్ల నారాయణనాయుడు, పర్వతాల వెంకట రత్నం, నెల్లూరు పెంచలయ్య, ఈశ్వరయ్య, సయ్యద్ సన్నావుల్లా సచివాలయం సిబ్బందితో కలిసి లబ్దిదారుల ఇండ్ల వద్దకు వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక్కసారి వెయ్యిరూపాయాలు పెన్షన్ పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడుకే దక్కిందని అన్నారు. రానున్న రోజులలో అభివృద్ధి పనులు కూడా అద్భుతంగా జరుగుతాయని అన్నారు. ఈ సందర్భంగా వారు సిఎంకి, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి మండల నాయకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## అమ్మకు ఒక మొక్క



**ఆత్మకూరు, జులై2, ప్రభాతవార్త :** పర్యావరణ పర్యవేక్షణ ధ్యేయంగా భారత ప్రధాని నరేంద్రమోడి పిలుపు మేరకు అమ్మకు ఒక మొక్క అనే కార్యక్రమాన్ని బిజెపి నాయకులు చేపట్టారు. మంగళవారం ఆత్మకూరు టౌన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సప్తై ఊ ఆత్మకూరు టౌన్ అధ్యక్షుడు కరటంపాటి సుధాకర్ ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. బిజెపి నాయకుచలు పాల్గొన్నారు.

## సంగంలో వరుస చోరులు



**సంగం జులై 2 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన సంగంలో వరుస చోరీలు జరగడంతో ప్రజలు హడలెత్తి పోయారు. నాలుగు చోట్ల చోరిలు జరగడంతో ఎస్ఐ నాగార్జునరెడ్డి రంగ ప్రవేశం చేశారు. నాలుగు ఇండ్లలో సుమారు 5 లక్షలు నగదు, బంగారు అపహరణకు గురైనట్లు ఎస్ఐ నాగార్జునరెడ్డి తెలిపారు. అనుమాల శెట్టి రా మా రావు అనే వ్యక్తి ఇంటి వెనుక వైపు నుండి ప్రవేశించి చోరి చేశారు. 2 గాజులు, నగదు అపహరణకు గురైనట్లు బాధితరులు తెలిపినట్లు ఎస్ఐ వివరించారు. అలాగే కె వెంకటేశ్వర్లు అనే వ్యక్తి జొన్నవాడకు వెళ్లిఉన్న సమయంలో ఇంట్లో కూడా చోరి జరిగినట్లు ఆయన తెలిపారు. క్లూస్‌టీంని పిలిపించి వేలిముద్రలు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అలాగే మరో ఇంట్లో కూడా చోరి జరిగినట్లు బాధితులు ఫిర్యాదు చేశారని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## ఇదికదా బాధ్యతంటే... వెల్ఫేర్ అసిస్టెంట్ చర్యల్ని కొనియాడుతున్న గ్రామస్తులు



**జలదంకి, జులై 2, ప్రభాతవార్త :** విధులలో అంకితభావం పెద్దమనసుతో ఆవెల్ఫేర్ అసిసెంట్ పదుగురిచేత శభాష్ అనిపించుకుంటున్నాడు. జలదంకి మండలం కమ్మవారిపాళెం సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ శివప్రసాద్ జులై ఒకటిన ఎన్‌టిఆర్ బరోసా పెన్షన్‌ను నిర్దేసించిన మేరకు ఉదయం ఆరు గంటలనుంచే శ్రీకారంచుట్టా రు. అందరికి అందజేసి గ్రామానికి చెందిన గొట్టిపాటి వెంకటేశ్వర్లు అనారోగ్య కారణంగ ఒంగోలులోని ఓఆసు పత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలుసుకొని హుటాహుటిన మండల టిడిపి నేత కరియావుల అప్పలయ్య నాయుడు సహకారంతో ఆసుపత్రికి చేరుకొని పెన్షన్ నగదును అందజేశా డు. ఈపరిణామానికి పాపం ఆవృద్ధుడు కన్నీళ్ళుపెట్టుకున్నాడు. ఆపదలో వున్న సమయంలో తనను వెతుకుంటువచ్చి సాయం చేశావయ్య కృతఘ్నుడ్ని ,మీమేలు మరువలేనని రెండుచేతులెత్తి దం డంపెట్టడం గమనార్హం. అప్పలయ్యనాయుడు ఎపుడు గ్రామంలో పెద్దమనసుతో ఆపదలో వున్నవారికి అండగ వుండడం అందరికి ఎరుకే ఇపుడు తనకుకూడా అంటు గుర్తుచేసుకున్నాడు. ఈవిషయం ఆనోటా, ఈనోటా గ్రామంలో తెలిసింది. అందరు వెల్ఫేర్ అసిస్టెంట్ చర్యల్ని కీర్తించారు. ఇలాంటి మానవత్వంవున్న ఉద్యోగులు వుంటే అందరికి మేలు జరుగుతుంది పదికాలాలపాటు ఇక్కడే వుండు నాయానా అంటు కోరుకుంటుండడం విశేషం.

## కొడవలూరు మండలంలో గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలు

**కొడవలూరు జులై 1 ప్రభాతవార్త:** కొడవలూరు మండలంలోని 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలు రామన్నపాలెంలో శివసాయి ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల, నార్త్‌రాజుపాలెంలో శ్రీ ఎస్వీ మందిర్ ప్రధమిక మరియు ఉన్నత పాఠశాల, రెగడచెలికలో ప్రధమిక మరియు ఉన్నత పాఠశాల, బొడ్డువారిపాలెంలో ఓవెల్ ప్రధమిక మరియు ఉన్నత పాఠశాల, నార్త్‌రాజుపాలెంలో ఓవెల్18 (సిబిఎసి) ప్రధమిక మరియు ఉన్నత పాఠశాలకు మరియు 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు ప్రభుత్వంచే గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలు: గండవలరంలో ఎస్‌స్టీ. మేరీ ప్రధమిక ఉన్నత పాఠశాల, నార్త్‌రాజుపాలెంలో వశిష ప్రధమిక ఉన్నత పాఠశాల, హైగ్రీవ ప్రధమిక ఉన్నత పాఠశాల, యల్లాయపాలెంలో క్యామ్‌బ్రిడ్జ్ మరియు న్యూక్యామ్‌బ్రిడ్జ్ ప్రధమిక ఉన్నత పాఠశాలలకు ప్రభుత్వం గుర్తింపు పొందిన పాఠశాలలుగా మండల విద్యాదికారి జి. వసంతకుమారి ఓ ప్రకటనలో తెలిపారు. కావున పిల్లల తల్లిదండ్రులు ఆలోచించి పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో మాత్రమే చేర్పవలసిందిగా సూచించారు.

## మాదిగ వాడల్లో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణలు చేయాలి

ఉలవపాడు, జులై 2, ప్రభాతవార్త మహాజన నేత మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల వార్షికోత్సవం ప్రతి మాదిగ వాడల్లో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణలు చేయాలని పిలుపునిచ్చారు. దానిలో భాగంగా జులై 7వ తేదీ మన్నేటి కోటలో జరగబోవు బహిరంగ సభ పోస్ట్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ రావినూతల ముత్తు మాదిగ, ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోఆర్డినేటర్ మొత్తళ్ల చంద్ర మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉలవపాడు మండల అధ్యక్షులు ఐజాక్ మాదిగ, ఎంఎస్పీ ఉలవపాడు మండలం అధికార ప్రతినిధి వినయ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మన్నేటికోట గ్రామ అధ్యక్షుడు రావినూతల రాజేష్ మాదిగ, సతీష్ మాదిగ, ఆమోస్ మాదిగ, టోనీ మాదిగ వంశీ మాదిగ, సురేంద్ర మాదిగ, కృష్ణ బాబు మాదిగ, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## అమరావతి రైతు పాదయాత్రకు సంఘీబావం

ఉలవపాడు, జులై 2, ప్రభాతవార్త రాష్ట్రంలో కొత్తగా తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడంతో రాజధాని అమరావతి నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. ఈ సందర్భంగా రాజధాని భూములు ఇచ్చిన రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ వెంకన్నను దర్శించుకోవడానికి అమరావతి నుంచి తిరుమలకు పాదయాత్ర చేపట్టారు. దాదాపు 30 మంది రైతులు చేపట్టిన పాదయాత్ర మంగళవారం ఉలవపాడు చేరుకోగా.. రాజధాని ప్రాంతంలోని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ పాల్గొని పాదయాత్రకు మద్దతు తెలిపి రెండు కిలోమీటర్ల దూరం వారితో కలిసి నడిచారు. ఈ సందర్భంగా ఉలవపాడు మండల టీడీపీ ఆధ్వర్యంలో రాజధాని రైతులకు ఘన స్వాగతం పలికారు. ఉలవపాడులోని టీడీపీ కార్యాలయంలో కొదినదసేపు రైతులు సేద తీరారు. తర్వాత కే. రాజుపాలెం అడ్డరోడ్డు వద్ద స్థానికులు రైతులను కలిసి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల టీడీపీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, కందుకూరు పట్టణ టీడీపీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు పడపాటి సుధాకర్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పొడపాటి మహేష్, ఉలవపాడు మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు సన్నెబోయిన ప్రభావతి, మండల తెలుగు యువత అధ్యక్షులు తొట్టెంపూడి మాల్యాద్రి, పార్టీ నాయకులు దాసరి వెంకటరావు, రాచగర్ల శివకుమార్, షేక్ ఖాదర్ భాష, అమ్మనబ్రోలు శ్రీను, చెరుకూరి వంశీకృష్ణ, మద్దెల రామారావు, బొడ్డు బాలకృష్ణ, వెంకట రమణ, వెగ్రి శంకర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లు పంపిణీలో బుచ్చి మున్సిపాల్టీకి ప్రధమస్ధానం



బుచ్చి జులై 1 ప్రభాతవార్త ఎన్టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేయడంలో బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీకి జిల్లాలో ప్రధస్ధానం లభించింది. మొదటి రోజు 97 శాతం సాధించడం జరిగింది. మిగిలింది కూడా మంగళవారం పూర్తి చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కషనర్ రమణబాబు మాట్లాడు తు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపె ట్టిన ఎన్టిఆర్ భరోసా పెన్షన్లు పంపిణి కార్యక్రమం వేకో జామునుండే పంపిణి చేపట్టడం జరిగిందని అన్నారు. పెన్షన్లు పంపిణి కార్యక్రమంలో పాల్గోన్న సచివాలయ సిబ్బందికి,పలు శాఖల అధికారులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు,అభినందనలు తెలిపారు.

## డాక్టర్స్‌డేని పురస్కరించుకుని డాక్టర్ నాయుడుకు సత్కారం




**కావలి రూరల్, జులై 2 ప్రభాతవార్త** జాతీయ డాక్టర్స్‌డేని పురస్కరించుకుని నెల్లూరు జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ప్రజారోగ్య జిల్లా కమిటీ, జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ సర్జన్, కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడుని సత్కరించారు. కరోనా సమయంలో తన ప్రాణాలను కూడా లెక్కచేయకుండా 87 సంవత్సరాల వయసులో కూడా వైద్య సేవలు అందించడమే కాకుండా పేద ప్రజలకు కార్పొరేట్ మెగా ఉచిత వైద్యశిబిరాలు అందించి పేద ప్రజల మన్ననలు పొందినందుకు డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడుకు ఉత్తమ డాక్టర్‌గా మెమోంటో అందజేసి దుశ్శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభాకర్‌నాయుడు మాట్లాడారు. కావలి, పరిసర ప్రాంత పేద ప్రజలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యాన్ని అందించాలనే సంకల్పంతో కార్పొరేట్ వైద్యుల సహకారంతో 124 ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిబిరాలలో 500 మంది నుంచి వెయ్యి మంది దాకా ఉచితంగా వైద్య సేవలు అందించడమే కాకుండా ఉచితంగా మందులు పంపిణీ చేసి భోజన వసతి కల్పించడం జరిగిందన్నారు. పేద వారికి కార్పొరేట్ వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేపట్టడం జరిగిందని తెలిపారు. డాక్టర్స్‌డే సందర్భంగా నన్ను సత్కరించిన ప్రజారోగ్య జిల్లా కమిటీ, జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజారోగ్య వేదిక జిల్లా అధ్యక్షులు డాక్టర్ బి.రాజేశ్వరరావు, డాక్టర్ ఎ.వి.రమణయ్య, డాక్టర్ ప్రభాకర్‌నాయుడు మిత్ర బృందం, వివిధ స్వచ్ఛంద సంస్థల బాధ్యులు పాల్గొన్నారు.

## పాఠశాల బస్సు ప్రమాదం తనను ఎంతగానో కలిచివేసింది !



**కావలి, జులై 2 ప్రభాతవార్త** చిన్నారి విద్యార్థులు వెళ్లే పాఠశాల బస్సు ప్రమాదానికి గురి కావడం, గాయపడ్డ చిన్నారుల రోదనలు ఒక వైపు, క్లీనర్ మృతి మరో వైపు తన హృదయాన్ని కలిచివేసిందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి(కావ్య కృష్ణారెడ్డి) తెలిపారు. కావలి ముసునూరు జాతీయ రహదారిపై ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూలు బస్సు ప్రమాదంలో గాయపడి వివిధ వైద్యశాలలో చికిత్స పొందుతున్న చిన్నారి విద్యార్థుల్ని మంగళవారం ఆయన చూసి చలించిపోయారు. గాయాలపాలైన చిన్నారులను ఆయన ఓదార్చారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితుల్ని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యుల్ని ఆదేశించారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన బస్సు క్లీనర్ దేవరాల చినకొండయ్య మృతదేహాన్ని సందర్శించారు. అక్కడికక్కడే కుటుంబానికి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించారు.

**జాతీయ రహదారి అధికారుల అలసత్వం...యాజమాన్యం అనాలోచిత చర్య....** మంగళవారం జరిగిన పాఠశాల బస్సు రోడ్డు ప్రమాదంపై కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడారు. జాతీయ రహదారి అధికారుల అలసత్వం, ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ పాఠశాల యాజమాన్య అనాలోచిత చర్యల వల్ల ఈ ప్రమాదం జరిగిందన్నారు. పాఠశాల యాజమాన్యం జాతీయ రహదారిపై డివైడర్‌ను పగులగొట్టి పాఠశాలకు దారిని ఏర్పాటు చేసుకోవడం వల్ల ఈ ప్రమాదం సంభవించిందన్నారు. పాఠశాల గుత్తాధిపత్యంలో భాగంగా ఈ ప్రమాదం చోటుచేసుకుందన్నారు. అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న దారులను జాతీయ రహదారి అధికారులు మూసివేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం ఈ ప్రమాదానికి బాధ్యత వహించాలన్నారు. కావలి ఎమ్మెల్యే కావ్య వెంట ఆర్డీవో శీనానాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్, తహశీల్దార్ నగేష్, టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలులో సరికొత్త వరవడికి శ్రీకారం



**కోవూరు, జులై 2 ప్రభాతవార్త :** సంక్షేమం అంటే మాటల్లో చెప్పడం కాదని, ప్రజాప్రతినిధులే ప్రజల వద్దకు వెళ్లి ప్రజలతో మమేకమై ఆ సంక్షేమ ఫలాలను ప్రజలకు చేర్చడమే సంక్షేమ పథకాల అమలులో సరికొత్త వరవడికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం జరిగిన ప్రతిష్టాత్మక పింఛన్‌ల పంపిణీ కార్యక్రమంలో భాగస్వాములై విజయవంతం చేసిన సచివాలయ సిబ్బందికి , మండల స్థాయి అధికారులకు స్థానిక టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులకు మంగళవారం మనసారా అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. వేకువజామునే ఇంటింటికి వెళ్లి తలుపులు తట్టి వృద్ధులకు , దివ్యాంగులకు నగదు చేర్చడంలో వీరు పోషించిన పాత్ర అభినందనీయం అన్నారు. రానున్న రోజుల్లో ఇదే స్ఫూర్తితో పరస్పరం సహకరించుకుంటూ సమన్వయంతో ప్రభుత్వ పథకాలను ప్రజల ముంగిటికే చేర్చడంలో కీలకపాత్ర పోషించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. పింఛన్‌ల పంపిణీ కార్యక్రమం విజయవంతం కావడంతో తమవంతు పాత్ర పోషించిన మీడియా మిత్రులను కూడా ఈ సందర్భంగా అభినందిస్తున్నామన్నారు.

## అమరవీరులకు కొవ్వొత్తులతో అశ్రునివాళి



**వింజమూరు, జులై2, ప్రభాతవార్త :** శ్రీనగర్ నదీసమీపంలో వరదప్రవాహం వలన అశువులు బాసిన వీరజవాన్లకు వింజమూరు బిజెపి ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. వింజమూరు మండల బిజెపి అధ్యక్షుడు దేగా మధు ఆధ్వర్యంలో స్థానిక శివాలయం నుండి ఆర్టీసి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల 15వ తేదీన శ్రీనగర్ సమీపంలోని నిహాల్ నదీసమీపంలో కవాతు చేసిన అనంతరం నది దాటుతుండగా వచ్చిన వరద ప్రవాహంలో 5మంది జవాన్లు ప్రవాహంలో మృతిచెందారన్నారు. అందులో ముగ్గురు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారన్నారు. వీరి ఆత్మకు శాంతి చేకూరాలని కాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పులిచర్ల వెంకటనారాయణరెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ కదిరి వెంకటరంగారావ్, నాయకులు మెంటా రమేష్, దినేష్‌రెడ్డి, మేకపాటి మాల్యాద్రి, శ్రీనాథ్, రాజశేఖర్, ప్రకాష్, మాధవరెడ్డి, శ్రీనివాసులు, లక్ష్మయ్య, బ్రహ్మయ్య, నోటి మాల్యాద్రిరెడ్డి, ఎస్.ప్రవీణ్‌కుమార్, కిషోర్‌రెడ్డి, మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా రెయిన్‌బోలో క్యాన్సర్ శస్త్రచికిత్స




**నెల్లూరు జులై 2, ప్రభాతవార్త-వైద్యం** ఒక్క రూపాయి ఖర్చు లేకుండా తమ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ ద్వారా ఒక యువకుడి భుజంలో ఉన్న అత్యంత అరుదైన క్లిష్టతరమైన క్యాన్సర్ గడ్డను శస్త్రచికిత్స చేసి విజయవంతంగా తొలగించామని రెయిన్‌బో స్పెషాలిటీ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పేనేటి సునీల్‌కుమార్, ఆర్థోపెడిక్ అంకాలజిస్ట్ డాక్టర్ అనిల్‌చౌదరిలు తెలిపారు. మంగళవారం నగరంలోని ఆ ఆసుపత్రిలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్, అనిల్‌చౌదరిలు మాట్లాడుతూ చీరాల పట్టణానికి చెందిన 27 ఏళ్ళ దుర్గాప్రసాద్‌కి కుడి భుజంపై గడ్డ వచ్చి వేగంగా పెరిగిందన్నారు. ఆ యువకుడు ఎంఆర్ఐ చేయించుకుని గుంటూరు, హైదరాబాద్‌లలోని కార్పొరేట్ క్యాన్సర్ ఆసుపత్రులకు వెళ్ళగా లక్షలాది రూపాయలు ఖర్చు అవుతుందని బాధపడ్డాడన్నారు. అలాగే క్యాన్సర్ గడ్డ రక్తనాళానికి అతుక్కుని ఉండటంతో అత్యంత రిస్క్‌తో కూడిన ఆపరేషన్ అని చెప్పారన్నారు. తెలిసిన వారి ద్వారా ఆ యువకుడు నెల్లూరులోని రెయిన్‌బో ఆసుపత్రికి వచ్చాడన్నారు. ఇక్కడ అన్ని రకాల పరీక్షలు చేసి, ఆ యువకుడికి అగ్రెసివ్ టెండాన్ షీత్ ఫైబ్రోమా అనే అరుదైన క్యాన్సర్ గడ్డ రక్తనాళానికి అతుక్కుని ఉన్నట్టు గుర్తించామన్నారు. కేసును ఒక ఛాలెంజ్‌గా తీసుకుని 5గంటలకు పైగా శస్త్రచికిత్స చేసి, ఆ యువకుడి ప్రాణాలు కాపాడామన్నారు. రోగి కోలుకున్నాడని డిశ్చార్జి చేస్తున్నామని వారు తెలియచేశారు. హైదరాబాద్, విశాఖపట్నం, చెన్నై లాంటి మెట్రో నగరాల్లో ఉండే ఆర్థోపెడిక్ అంకాలజిస్ట్ కలిసిన విభాగం నెల్లూరులో తమ ఆసుపత్రిలో ఉన్నట్లు వారు వెల్లడించారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా ఇలాంటి క్లిష్టతరమైన ఆపరేషన్లను తమ ఆసుపత్రిలో చేస్తున్నామని రోగులు వినియోగించుకోవాలన్నారు.

## బాధితులకు అండగా ప్రభుత్వం

**నెల్లూరు జులై 2, ప్రభాతవార్త-వైద్యం** కావలి సమీపంలో జరిగిన స్కూల్ బస్ ప్రమాద ఘటనపై తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేశాడు. ఈ ప్రమాదంలో క్లీనర్ మృతి చెందడం అత్యంత బాధాకరమని, దురదృష్టకమన్నాడు. ప్రమాదంలో చిన్నారులకు గాయాలు కావడం మాటలకందని విషాదానికి తనని గురి చేసిందని అజీజ్ తెలిపాడు. ప్రమాద బాధితులను ప్రభుత్వం తప్పకుండా అన్ని విధాలా ఆదుకుంటుందని ఆయన స్పష్టం చేశాడు. గాయాలపాలైన చిన్నారులకు ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలు అందిస్తుందని ఆయన మంగళవారం ఒక ప్రకటనలో తెలియచేశాడు.

## విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణి



**బుచ్చి జులై 2 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలం కాగులపాడు గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక గిరిజన పాఠశాలలో చదువుతున్న బాలబాలికలకు బుచ్చిరెడ్డిపాళెం సహారా ఎడ్యుకేషనల్ రూరల్ డవలప్‌మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నోటి పుస్తకాలు పలకలు,పెన్నులు అందజేశారు. ఈకార్యక్ర మానికి ముఖ్య అతిధిగా మండల విద్యాశాఖాధికారి 2 పి.వి రత్నం వ్యవహారించారు. మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవడానికి నిరుపేదల కు ప్రభుత్వం మంచి అవకాశాలు కల్పించందని అన్నారు. యూనిఫారా లు,బూట్లు,పుస్తకాలు, మధ్యహ్నబోజనం అన్ని అందుబాటులో తీసుకొని వచ్చిందని అన్నారు. పిల్లల తల్లుకు అమ్మఒడి నగదు లబిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు చదువుకోవాలని అన్నారు. సహారా ఎడ్యుకే షనల్ సొసైటీ అధ్యక్షులు యజ్ఞానిభాషా సేవలు అభినందనీ యమని అన్నారు. సహకరించిన దాతలు విజయ్‌కుమారికి సొసైటీ అధ్యక్షులు యజ్ఞాని భాషా ప్రత్యేక ధన్యవాదాలు తెలి పారు. ఈకార్యక్రమంలో పాఠ శాల ఉపాధ్యాయులు రమేష్, రాజ్యలక్ష్మి, పిల్లల తల్లిదండ్రులు పాల్గోన్నారు.

## గాజుల మల్లికార్జునని పరామర్శించిన ప్రసన్న



**కోవూరు, జులై 2 ప్రభాతవార్త** : కోవూరు మండల వైసీపీ సేవాదళ్ అధ్యక్షుడు గాజుల మల్లికార్జున ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై చికిత్స అనంతరం వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం కోవూరు మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి.. మల్లికార్జునని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. ఈ సమయంలోనే ధైర్యంగా ఉండాలని మల్లికార్జున కుటుంబ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు డి. నిరంజన్‌బాబురెడ్డి, ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, మండల వైసీపీ పార్టీ అధ్యక్షుడు సుబ్బారెడ్డి, గ్రామ సర్పంచ్ శ్రీవాణి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, మురళీ , తదితరులు ఉన్నారు.

## పర్యావరణాన్ని కాపాడండి



**నెల్లూరు జులై 2, ప్రభాతవార్త-వైద్యం** ప్రతి ఒక్కరు ఒక మొక్కని నాటి తమ వంతు బాధ్యతగా పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సి న బాధ్యత మనందరిపై ఉందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి తెలిపాడు. మంగళవారం జూన్ 23 నుంచి డాక్టర్ శ్యామ్‌ప్రసాద్‌ముఖర్జీ బలిదాన్ దివస్ నుండి జూలై 6న ఆయన జయంతి వరకు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ కోసం ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించిన ఏక్ పేడ్ మా కే నామ్ పేరుతో ప్రతి ఒక్కరు ఒక మొక్కని నాటాలి అనే కార్యక్రమాన్ని చేపట్టిన విషయం విధితమే. అందులో భాగంగా మంగళవారం నగరంలోని రామలింగాపురం శ్రీహరినగర్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్‌కుమార్, రామలింగాపురం మండల అధ్యక్షు డు చిలకపాటి శ్రీనివాసులు, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఘంటా విజయశ్రీలు అమ్మ పేరుతో మొక్కలు నాటారు. శీపారెడ్డి మాట్లాడుతూ మొక్కలను పెంచడం వల్ల పర్యావరణాన్ని కాపాడడమే కాకుండా, ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని కల్పించవచ్చన్నాడు. ప్రస్తుతం వాహనాలతో నగరాలు, పట్టణాలు, పల్లెలు కూడా కాలుష్యంలో చిక్కుకున్నాయన్నాడు. కాలుష్యం నుంచి మనల్ని రక్షించుకోవాలంటే ఖచ్చితంగా మొక్కలని పెంచాలన్నాడు.

## ఎపి ఎన్జీవోస్ కావలి తాలూకా సమావేశం



కావలి రూరల్, జులై 2 ప్రభాతవార్త ఎపి ఎన్జీవోస్ కావలి తాలూకా యూనిట్ సమావేశం కావలి ఎంపిడివో కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం జరిగింది. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఎపి ఎన్జీవో సం ఘం అధ్యక్షులు, కార్యదర్శుల ఆదేశాల మేరకు కావలి పట్టణం ఆంధ్రప్రదేశ్ 4వ తరగతి ఉద్యోగుల అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు కె.సందీప్ చక్రవర్తి, కార్యదర్శి విద్యాసాగర్, రాష్ట్ర గౌరవాధ్యక్షులు జి.నాగేశ్వరరావుల అధ్యక్షతన కావలి పట్టణ 4వ తరగతి ఉద్యోగుల అసోసియేషన్ ఎంపిక జరిగింది. 4వ తరగతి ఉద్యోగుల అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా షేక్ గయాజ్, ఉపాధ్యక్షులుగా యం.శ్రీకుమార్, ప్రధాన కార్యదర్శిగా కె.కనకాద్రి, అసోసియేట్ కార్యదర్శిగా ఎస్.డి.జమీల, ట్రజరర్‌గా ఎ.సురేష్, సభ్యులుగా శ్రీనాథ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎపి ఎన్జీవోస్ కావలి తాలూకా అధ్యక్షులు ఎన్.శివకుమార్, కార్యదర్శి డి.వి.నాగరాజు,ఉపాధ్యక్షులు దీక్షితులు పాల్గొన్నారు.

## ఇంటర్, డిగ్రీ కళాశాలలో కాంట్రాక్ట్ లెక్చరర్స్‌కు రెన్యువల్ ఉత్తర్వులు ఇవ్వాలి

**ఉలవపాడు, జులై 2, ప్రభాతవార్త** ఇంటర్, డిగ్రీ కళాశాలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్స్‌కు 2024-25 విద్యా సంవత్సరానికి రెన్యువల్ ఉత్తర్వులను వెంటనే జారీ చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్‌టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఆర్.మోహన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కామ్రేడ్ ఆర్.మోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో 700 ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలు ఉన్నాయి. ఈ కళాశాలలో 3,629 మంది కాంట్రాక్ట్ లెక్చరర్స్ పని చేస్తున్నారు. రెగ్యులర్ లెక్చరర్‌స కేవలం 1200 మంది మాత్రమే, అంటే 67 శాతం మంది కాంట్రాక్ట్ లెర్చరర్లతో కళాశాలలో విద్యాబోధన చేయిస్తున్నారు. అలాగే రాష్ట్రంలో 173 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 630 మంది కాంట్రాక్టు అధ్యాపకులు, విద్యాబోధన చేస్తున్నారు. వీరందరికి గత రెండు నెలలుగా జీతాలు లేవు, కానీ కళాశాల ప్రారంభమై వారం రోజులు గడుస్తున్నా ఇంత వరకు రెన్యువల్ ఉత్తర్వులు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయలేదు. అయితే 2019 లో ఎన్నికలు సమీపిస్తున్న కాలంలో టీడీపీ ప్రభుత్వం కాంట్రాక్టు లెక్చరర్స్ మినిమం టైం స్కేల్ అమలు చేస్తూ ప్రతి ఏటా పది రోజులు విరామంతో 12 నెలలు జీతాలు ఇచ్చేలా జీవో జారీ చేసింది. వెంటనే ఎన్నికలు రావడంతో ఆ జీవో అమలు ఆగిపోయింది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ జీవోను ఒక సంవత్సరం అమలు చేసింది. ఆ తర్వాత రద్దు చేసి 10,11 నెలలకు మాత్రమే జీతాలు ఇచ్చేలా ఉత్తర్వులు ఇచ్చింది. అనంతరం కాంట్రాక్ట్ లెక్చరర్స్ ను పర్మినెంట్ చేస్తానని చేసిన వాగ్దానం మేరకువైసీపీ ప్రభుత్వం 2023 అక్టోబర్ నెలలో కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులర్ చేస్తూ మొదట క్యాబినెట్‌లో ఆమోదం తెలిపింది. ఆ తర్వాత అసెంబ్లీలో బిల్లు పెట్టి గవర్నర్‌కు పంపింది. గెజిట్ నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది. ఆ తర్వాత జీవో నెంబరు 114 విడుదల చేసింది. జీవో నెంబరు 114 ప్రకారం వారిని రెగ్యులర్ చేయకుండానే వైసీపీ ప్రభుత్వం దిగిపోయింది. అందువలన ప్రస్తుత చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఇంటర్, డిగ్రీ కళాశాలలో పని చేస్తున్న 4,369 మంది కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ను పర్మినెంట్ చేయాలని ఆర్.మోహన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## వర్షాకాలం ప్రారంభం అయింది....
## కాలువలు...డ్రైన్లు పూడి పోయివున్నాయి.....



సంగం/బుచ్చి జులై 2 ప్రభాతవార్త వర్షాకాలం ప్రారంభం అయింది.... అత్యంత కీలకమైన డ్రైన్లు.... పంటకాలువలన్ని పూడిపోయి రైతులు ఆందోళన చెందుతున్నారు. సంగం,బుచ్చి రెండు మండలాలకు సంబందించిన కాలువలన్ని కలిసిపోయి ఉంటాయి. సుమారు 5 సంవత్సరాల క్రితం కాలువలు పూడికతీసి ఉంటారని తరువాత కాలువల పూడికతీతలు పట్టించుకున్న దాఖలాలు లేవని రైతులు వాపోతున్నారు. కొన్ని సంవత్సరాలుగా ఇరిగేషన్ శాఖ ఒకటి ఉన్నది అన్న విషయాన్నే ప్రజలు మరచిపోయారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పాలకులు స్పందించి డ్రైన్లు,ఇరిగేషన్ కాలువలపైన ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరుతున్నారు. కోవూరు నియోజకవర్గం ప్రధానంగా డెల్టా ప్రాంతం ఇక్కడ ఇరిగేషన్ కాలువలు ఎక్కువ,డ్రైన్లు ఎక్కువ పాలకులు స్పందించి కాలువలు,డ్రైన్లు పూడిక తీయించాలని రైతులు కోరుతున్నారు.



## విద్యుత్ భద్రతపై అవగాహన కలిగి ఉండాలి



**ముత్తుకూరు, జులై2, ప్రభాతవార్త** విద్యుత్ భద్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని ఆదాని పోర్ట్సు స్పెషల్ ఎకనామిక్ జోన్ లిమిటెడ్ గ్రూప్ హెచ్ ఆర్ హెడ్ జై కురాణ పేర్కొన్నారు. మంగళవారం ఆదాని కృష్ణపట్నం పోర్టులో నిర్వహించిన జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ భద్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాల్సిన అవసరంపై ఉందన్నారు. విద్యుత్ ప్రమాదాలు వలన దేశంలో ప్రతి ఏడాది వందలమంది మృతి చెందుతున్నారని అలాగే గాయాల పాలవుతున్నారని ఆయన వివరించారు. విద్యుత్ ప్రమాదాల నుండి ఏ విధంగా రక్షణ పొందాలి భద్రత చర్యలు చేపట్టాలి అనే విషయాలపై ఆయన వివరించడం జరిగింది. గత నెల 26నుండి వారం రోజులపాటు నిర్వహించిన వారోత్సవాల్లో సుమారు పోర్టు ఉద్యోగుల కార్మికులకు అవగాహనతో పాటు డెమోలు ఇవ్వడం ద్వారా విద్యుత్ భద్రతలపై ఆదాని కృష్ణపట్నం పోర్టు ఎలక్ట్రికల్ హెడ్ ఎస్.జి నాగేశ్వరరావు అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా విద్యుత్ భద్రతపై పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో ప్రతిభ చూపిన వారికి ప్రోత్సాహాలను అందించారు. ఈ కార్యక్రమంలో సీఓఓ రాజన్‌బాబు, అడ్మిన్ హెడ్ గణేష్‌శర్మ, కార్పొరేట్ అఫైర్స్ హెడ్ జి.వేణుగోపాల్, వివిధ విభాగాల హెచ్ఓడిలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం చిత్రపటాన్ని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పెట్టండి



**నెల్లూరు అర్బన్, జులై 2, ప్రభాతవార్త** జిల్లాపరిషత్ సీఈఓ కన్నమనాయుడుని మర్యాదపూర్వకంగా జనసే నపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ కిషోర్ కలిశారు. జనసేనపార్టీ అధ్యక్షులు రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదల పవన్‌కళ్యాణ్ చిత్రపటాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించినట్లుగా ఆఫీసులో ఉంచవలసిందిగా తెలిపారు. ఈ సందర్భంగా కన్నమనాయుడు మాట్లాడుతూ పంచాయతీరాజ్ అనేది అత్యంత కీలకమైన వ్యవస్థ, దాదాపు రాష్ట్ర పరిపాలనలో 70శాతం పంచాయతీరాజ్ లోనే ఉంటుందని మనిషి పుట్టుక నుండి జీవనం సాగించి అంతిమయాత్ర వరకు అన్ని రకాలుగా పంచాయతీరాజ్ వ్యవస్థపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని తెలిపారు. పౌరుల స్థితిగతులను మెరుగుపరిచేందుకు ఈ శాఖ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. జడ్పీకి సంబంధించిన అన్ని భవనాల్లో పవన్‌కళ్యాణ్ చిత్రపటాన్ని ప్రభుత్వం సూచించిన సైజుల్లో ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఈ సందర్భంగా గునుకుల కిషోర్ మాట్లాడుతూ దేశ అభివృద్ధికి పల్లెలు పట్టుకొమ్మలు అభివృద్ధి పరిస్తే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయనే దీర్ఘకాలిక ఆలోచనతో పవన్‌కళ్యాణ్ ఈ శాఖను ఎంచుకున్నట్లుగా భావిస్తున్నారు. గ్రామాల అభివృద్ధికి జనసైనికులు అందరూ కూడా నిస్వార్ధంగా సహకరిస్తారని యువతకు మంచి సందేశం ఇచ్చిన సీఈఓ గారిని అభినందించారు. జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్‌తో జిల్లా కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్, మౌనిష్, శరవణ, ఇశాక్, శీను, బన్నీ పాల్గొన్నారు.

## ఏపీజేయు జిల్లా అధ్యక్ష,ప్రధానకార్యదర్శిలుగా
## ఎం.చక్రవర్తి,జి.వెంకటేశ్వర్లు

**నెల్లూరు కార్పొరేషన్, జులై 2, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్(ఏపీజేయు)శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కమిటీ అధ్యక్షులుగా మనపాటి చక్రవర్తి,ప్రధాన కార్యదర్శిగా గర్రే వెంకటేశ్వర్లను ఎన్నుకునట్లు యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకుమాను వెంకట వేణు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదం శెట్టి శేఖర్ బాబులు సంయుక్తంగా వెల్లడించారు. మంగళవారం స్థానిక బాలాజీ నగర్ లోని యూనియన్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం గౌరవ అధ్యక్షులుగా ద్వారం వేణుగోపాల్ రెడ్డి, సలహాదారుగా రామచంద్రమూర్తి, కోశాధికారిగా మదన్ ఉపాధ్యక్షులుగా ఎం.మురళీమోహన్, సంయుక్త కార్యదర్శిగా యాదాల కృష్ణ కిషోర లను కూడా ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది రోజులు లోగా జిల్లా వ్యాప్తంగా సభ్యత్వం నమోదు కార్యక్రమం పూర్తి చేయాలని 15 రోజుల కల్లా జిల్లా కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించనున్నాట్లు తెలియజేశారు. మున్ముందు జిల్లాలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం, జర్నలిస్టుల సంక్షేమం కోసం నూతన కమిటీ పని చేయాలని వారికి సూచించారు.

## స్కూలు బస్సు ప్రమాద ఘటనను పరిశీలించిన జెసి, ఆర్డీవో



కావలి, జులై 2 ప్రభాతవార్త కావలి ముసునూరు టోల్‌గేటు సమీపంలో ఆర్ఎస్ఆర్ ఇంటర్నేనల్ స్కూలు బస్సు ప్రమాదానికి గురైందన్న విషయాన్ని తెలుసుకుని నెల్లూరు జాయింట్ కలెక్టర్ శేతు మాధవన్ హుటా హుటిన మంగళవారం కావలికి వచ్చారు. కావలి ఆర్డీవో వి.కె.శీనానాయక్‌తో ఆయన సంఘటన ప్రదేశాన్ని సందర్శించారు. ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. అనంతరం కావలి పట్టణంలోని పలు వైద్యశాలలో చికిత్స పొందుతున్న చిన్నారి విద్యార్థుల్ని పరామర్శించారు. వైద్యులతో మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఈ ప్రమాద సంఘటనలో గాయపడ్డ ఓ విద్యార్థిని చెన్నైకు తరలించిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపిస్తామని జాయింట్ కలెక్టర్ శేతు మాధవన్ తెలిపారు.